స్థాపితము 1925 రిజిస్టర్డునెం A— 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 16 : : హైద్రాబాద్, మంగళవారం 17-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101316

రోడ్డురవాణా కార్పొరేషన్

హైద్రాబాద్, జన 16: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషను సభ్యులుగా దిగువ పేర్కొన్న వారిని 1961 జనవరి 11వ తేదీ నుంచి ప్రభుత్వం నియమించింది. ఇప్పటివరకు యీబోర్డు సభ్యులుగా వున్నవారి పదవీకాలం ఆతేదీతో ముగిసిపోయింది

ఎం.పి. పాయ్, ఐ.సి.ఎస్. (అధ్యక్షుడు) జె.పి.ఎల్. గ్విన్, ఐ.ఎ.ఎస్. (ఉపాధ్యక్షుడు) సి. నరసింహం, ఐ.ఎ.ఎస్. ఎం. ఎ. అబ్బాసి, ఐ.ఎ.ఎస్. ఎస్.కె. గురుస్వామి, ఐ.ఎ.ఎస్. రవాణాశాఖకు సంబంధించిన ప్రభుత్వ ఉపకార్యదర్శి డా. ఎం. రంగయ్య, ఎం.ఎల్.ఎ. షహబుద్దీన్ అహ్మద్ ఖాన్, ఎం.ఎల్.ఎ. భారత ప్రభుత్వ రైల్వే మంత్రిత్వశాఖ నామినేటు చేసే ఇద్దరు ప్రతినిధులు (సభ్యులు)

ఖండ చక్కెర బెల్లం ఉత్పత్తి

హైద్రాబాదు, జనవరి 16

బెల్లము ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంటున్నది. ఖాదీ గ్రామపరిశ్రమల బోర్డు బెల్లం ఉత్పత్తికి చాలా తోడ్పడుతున్నది. దీని స్కీముల వల్ల 18862 మందిచెరకు ఉత్పత్తిదారులు లాభపొందారు. దాదాపు రూ 3 కోట్ల విలువచేసే మేలిరకం బెల్లం 15లక్షల మణుగులు ఉత్పత్తి చేయబడినది. బెల్లం ఖండ చక్కెర ఉత్పత్తివల్ల యేటా రూ. 22 లక్షలవరకు ఆర్థికలాభము చెరకు ఉత్పత్తిదారులకు మన రాష్ట్రంలో కల్గుతున్నది. ఈపరిశ్రమ 2.61188 మందికి ఉద్యోగాన్ని కల్పిస్తున్నది.

నదీ జలాల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు

కేంద్ర ప్రభుత్వం మైసూరు మహారాష్ట్రాలతో గూడా చర్చించే అవకాశం

సాంకేతిక కమిటీని ఏర్పరిచే ప్రతిపాదన చర్చకు రాలేదని మంత్రి శ్రీ అల్లూరి వివరణ

హైద్రాబాద్, జనవరి 16

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిమ్ రాకతో కృష్ణా గోదావరీ జలాల వివాదంపై సంప్రదింపులలో తొలి సంప్రదింపులు నేడు జరిగినవి. ఈ నదుల జలాల వినియోగంపై 1951లో రాష్ట్రాల మధ్య చేసుకోబడిన ఒప్పందపు న్యాయప్రతిపత్తి ప్రధానముగా పరిశీలింపబడినదని భావింపబడు చున్నది.

సెక్రెటేరియట్ కమిటి హాలులో జరిగిన సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ అడ్వొకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు ఈ వివాదపు న్యాయ అంశాల వివరించారు.

సమావేశానికి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం మాత్రమే కాక కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి ఉపమంత్రి షెరుభాయ్ లాల్ హతీ ప్లానింగ్ కమిషన్ (ఇరిగేషన్) సలహాదారు రావ్ భారత ప్రభుత్వ ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ పంచ్ దేవ్ లు హాజరైనారు.

రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పి.డబ్ల్యు.డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ప్లానింగ్ మంత్రి వి. రంగారెడ్డి వ్యవసాయమంత్రి ఎన్. రామచంద్రారెడ్డి ఆటవీశాఖ మంత్రి పళ్ళంరాజు ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రధాన కార్యదర్శి ఎమ్. పి. పాయ్, పబ్లిక్ వర్క్స్ ప్లానింగ్ ఆర్థికశాఖల కార్యదర్శులు కన్సల్టింగ్ ఇంజనీర్ ఎల్. వెంకటకృష్ణ అయ్యర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. సమావేశానంతరం పత్రికా ప్రతినిధులతో శ్రీ అల్లూరి మాట్లాడుతూ మైసూర్ మహారాష్ట్రప్రభుత్వాలు 1951 ఒప్పందాన్ని పునః పరిశీలించాలని చేస్తున్న డిమాండుపై తాము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభిప్రాయాన్ని తెలిపామని అన్నారు. ఈ వివాదాన్ని పరిశీలించుటకు ఒక టెక్నికల్ కమిటిని వేసే ప్రతిపాదన చర్చకు రాలేదన్నారు.

ఈ సమావేశానంతరం శ్రీ కేంద్ర మరియు రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రిచేంబర్ లో విడిగాకలసిమాట్లాడుకున్నారు. ఈ సాయంత్రమే హఫీజ్ మహమ్మద్ ఇబ్రాహిం ఢిల్లీ వెళ్ళారు. శ్రీ హతి రేపు గూడా ఇక్కడ ఉంటారు; నదీ జలాల వివాదంపై ఇంకా మాట్లాడగలరని ఆశించబడుచున్నది. నేటి ఉదయం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వెంట హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం హైద్రాబాద్ వచ్చారు.

రాష్ట్ర మూడవప్రణాళిక

రాష్ట్ర మూడవ ప్రణాళిక పరిమాణం రు. 306 కోట్ల మేరకు ఉండగలదని వస్తుతం దీనిలోమార్పేమీ ఉండబోదని ఢిల్లీనుండి నేడు తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు. శ్రీ సంజీవయ్య జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో పాల్గొని వచ్చారు. అన్ని రాష్ట్రాల మూడవ ప్రణాళికల పరిమాణంలో మూడున్నర శాతం తగ్గించాలనే ఒక ప్రతిపాదన కలదని ఈ కోత అనేది ఆ రాష్ట్ర ప్రభుత్వాలు తగినంత ధనాన్ని సేకరించలేకపోతే జరుగుతుందనిఅన్నారు.

నదీజలాలవివాదంపై సంప్రదింపుల అనంతరం పత్రికలవారికి కేంద్రమంత్రి హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం తాము ఈ వివాదాన్ని కూలంకషంగా రాష్ట్ర ప్రతినిధులతో చర్చించామన్నారు. ఇంకా తాము అవసరమని భావించిన మరోమారు ఈ సమస్యపై చర్చిస్తామన్నారు. మైసూర్ మహారాష్ట్ర ప్రభుత్వాలతోను ఇదేవిధంగా కేంద్రం సంప్రతించగలదని తెలుస్తున్నది. కేంద్రం ఈ వివాదాన్ని ఏ ట్రిబ్యూనల్, మధ్యవర్తిత్వం లేక న్యాయస్థానానికివే దించకుండానే పరిష్కరించివేయాలని తలుస్తున్నదని అభిజ్ఞ వర్గాలు సూచిస్తున్నాయి.

కేంద్రం ఈ వివాదంపై మూడు రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాల గ్రహించదలుస్తున్నదని రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పత్రికాప్రతినిధులకు తెలిపారు. రాష్ట్ర శాసన సభ శాసన మండలి నదీజలాల వివాదంపై ఆమోదించిన తీర్మానం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ దృక్పథాన్ని కేంద్ర ప్రతినిధులకు తాము తెలిపామన్నారు. 1951 ఒప్పందంకొనసాగాలనిరాష్ట్రాల పునర్నిర్మాణం దృష్ట్యా ఏమయినా స్వల్పమైనమార్పులచేయదలుస్తే అభ్యంతరం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోరుతున్నది.

మూడవ ప్రణాళికలో నూనె గింజల ఉత్పత్తి

మద్రాసు, జన 16

రెండవ ప్రణాళికలో నూనెగింజల ఉత్పత్తికై నిర్ణయించుకున్న లక్ష్యం 75.5 లక్షల టన్నులు కాగా మూడవ ప్రణాళికకై 92 లేక 95 లక్షల టన్నులు నిర్ణయింపబడగలదని కేంద్ర నూనె గింజల కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. సీతారామరెడ్డి నేడు తెలిపారు.

చైనా దురాక్రమణ నరికట్టుటకే సైన్య మంపబడింది

యుద్ధమునకు కాదని శ్రీ మీనన్ స్పష్టీకరణ

ఇందోర్, జనవరి 16

మనదేశ అధికారమును చైనానిర్ణయించుటను ప్రభుత్వమెట్టినందర్భంలో కూడ అనుమతించజాలదని కేంద్ర రక్షణమంత్రి శ్రీ కృష్ణ మీనన్ నిన్న ఇచట అంతర్జాతీయ సమస్యల భారతీయ సంఘ ఇందోర్ శాఖ సభలో మాట్లాడుతూ అన్నారు.

ముందుముందు దురాక్రమణ నరికట్టుటకు సైన్యము సరిహద్దుప్రాంతములకు తరలించబడిందని, అయితే ఇది ఒక గొప్ప యుద్ధానికి దారి తీయగలదనుకొనుట పొరపాటని శ్రీ మీనన్ చెప్పారు.

యువరాజుల సమాఖ్య స్థాపన

తనకు సంబంధం లేదని శ్రీ మాసాని ప్రకటన

బొంబాయి, జనవరి 16

బస్తర్ మాజీ పాలకుడు ప్రవీణ్ చంద్రభంజ్ యువరాజుల నూతన సమాఖ్యను ప్రారంభించు ప్రతిపాదన తనకు తెలియునని పత్రికలలో ప్రకటింపబడిన వార్తను స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ మాసాని నిన్నొక పత్రికా ప్రకటనలో ఖండించారు.

మొన్న బస్తర్ మహారాజు లక్నో నగరమున విలేకరుల గోష్ఠిలో మాట్లాడుచు తాను యువరాజుల సమాఖ్యను ప్రారంభించు నున్నట్లు, వానిస్థాపనకు శ్రీ మాసాని తనకు సహాయపడుచున్నట్లు తెలిపారు. దానిపై శ్రీ మాసాని పై విధంగా ఖండించారు

నిరశన దీక్ష

టెంపరరీ మేస్త్రీల సంఘ కార్యదర్శిచే

హైద్రాబాద్, జన 16

ఆంధ్రప్రదేశ్ టెంపరరీ మేస్త్రీల సంఘం (తెలంగాణా) కార్యదర్శి ఎమ్. ఎస్. సిద్దిఖ్ జనవరి 26వ తేదీ ఉదయం 11 గంటలకు గోషామహాల్ ప్రతాప్ బాగ్‌లోని రోడ్స్ డివిజన్ ఆవరణలో టెంపరరీ మేస్త్రీల ఇబ్బందుల నివారణకై నిరశన దీక్ష ను పూనగలరు.

భారతదేశమునకు కెనడా సహాయం

కొలంబో పథకంక్రింద 25 మిలియన్లడాలర్లు ఇవ్వనున్నట్లు చర్చిల్ వెల్లడి

బొంబాయి, జన 16

ప్రస్తుత ఆర్థిక సంవత్సరము (1960-61)లో కొలంబో పథకంక్రింద కెనడా ప్రభుత్వం భారతదేశ సహాయార్థం 25 మిలియన్ల డాలర్లను ప్రత్యేకించినదని భారతదేశమంగలి కొలంబో పథక ప్రాజక్టులను దర్శించుటకై లండన్‌నుండి నిన్న ఇచటికి వచ్చిన కెనడామంత్రి శ్రీ గార్డన్ చర్చిల్ ప్రకటించారు.

తాను భారతదేశమునకు ప్రయాణమయ్యే ముందు డి ఫెన్ బేకర్ మంత్రి వర్గము ప్రత్యేకించిన ఈ సహాయమునుండి అల్యూమినియం, రాగి, నికెల్ లోహాలరూపేణ; 11.7 మిలియన్ల డాలర్లు, ట్రాంబే అణుకేంద్రమునకు తుదిగ్రాంటుగా 6,00,000 డాలర్లు; 7 మిలియన్ల విలువగల గోధుమలు; మద్రాస్ నందలి కుంధా జలవిద్యుత్ ప్రాజెక్టునకు 9.5 మిలియన్ల డాలర్లు ఇవ్వాలని నిశ్చయించినటుచర్చిల్ తెలిపారు.

కుంధా జలవిద్యుత్ ప్రాజెక్టు కెనడా సహాయంతో భారత ప్రభుత్వం నిర్మించు చున్నది. దీనికై కెనడా ఇప్పటికే 23 మిలియన్ల డాలర్ల మేరకు సహాయపడింది ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో 9.5 మిలియన్లు మొదటి వాయిదా క్రింద చెల్లించ నున్నట్లు ఆయన చెప్పారు.

భూసార పరిశోధక యంత్రం

కొత్త నమూనాగా ప్రదర్శనం

హైద్రాబాద్, జన 16

అటవీ శాఖకు చెందిన భూసార పరిశోధక శాస్త్రజ్ఞుడు తయారు చేసిన ఒకయంత్రం యిక్కడ అఖిల భారత పారిశ్రామిక వస్తు ప్రదర్శనంలో ఏర్పాటు చేయబడ్డ ఫారెస్టు డిపార్టుమెంటు స్టాల్ లో ఉంచబడింది. ఈ యంత్రం భూమిలోని చెడును చూపి అన్ని విధాల ప్రయోజనకారిగా ఉంటుందని తలంచబడు చున్నది. ఈ నమూనా యంత్రం సరికొత్తగా వుండటమేకాక దీనినిర్వహణకూడా చూచే వారికి మంచి ఆకర్షణ కల్పిస్తున్నదని ప్రేక్షకుల అభిప్రాయాన్ని బట్టి వెల్లడి అవుతున్నది.

రాష్ట్ర అటవీశాఖ మంత్రి మొన్న యీ యంత్రాన్ని దాని తీరు తెన్నులను తిలకించి సంతృప్తిని ప్రకటించారు. అటవీ శాఖ కన్సర్వేటర్ శ్రీ కరియప్ప, తదితర అధికారులు మంత్రికి యంత్రం గురించి వివరించి దానిని పనిచేయించి చూపారు.

కెనడా ఇండియా అణురియాక్టర్

ప్రధాన మంత్రిచే ప్రారంభోత్సవం

బొంబాయి, జనవరి 16

ఇక్కడికి సమీపంలోగల ట్రాంబేలో రు 10 కోట్ల కెనడా ఇండియా అణురియాక్టర్‌కు ప్రధాని నెహ్రూ నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ ప్రారంభోత్సవానికి నలుబది దేశాల ప్రతినిధులు హాజరయినారు వీరిలో కెనడామంత్రి గార్డన్ చర్చిల్ యు. కె ఆటమిక్ అథారిటి చైర్‌మెన్ సర్ రోగర్ మాకిన్స్ యు ఎస్. అణుశక్తి కమిషన్ కమీషనర్ డాక్టర్ రాబర్టు విల్‌సన్ కలరు.

ప్రధాని నెహ్రూ ఈ అణురియాక్టర్‌ను అంతర్జాతీయ సహకారానికి చిహ్నంగా వర్ణిస్తూ ఇది ఏ జాతికి ఛాలెంజి కాదని భారతదేశపు దారిద్ర్యానికి అజ్ఞానానికి బలహీనతకు సవాల్ వంటిదని అన్నారు. ఈ రియాక్టర్‌ను ఒక్క భారతదేశం అభివృద్ధికే కాక ఇతర దేశాలకు ప్రధానముగా ఆసియాదేశాల పురోభివృద్ధికి వాడగలమని అన్నారు శ్రీ నెహ్రూ.

అణుశక్తి విజ్ఞానం శాంతియుత అవసరాలకు తోడ్పడాలని అణుశక్తిని మంచికి వెడుకు ఉపయోగించవచ్చని అన్నారు. ట్రాంబేలో మన యువ సైంటిస్టుప్రతిభ యొక్క శక్తులుమానవాళికి ఉపయోగించే విధంగా వెలికి తీయడానికి అపారంగా కృషిచేస్తున్నారని శ్రీ నెహ్రూ వివరించారు. తమ 40 నిమిషాల ప్రసంగంలో ప్రధానినెహ్రూ యు ఎస్.ఏ.కెనడా ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా మనతో స్నేహసంబంధాల కల్గి ఉండి మన అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు అభినందించారు

సికింద్రాబాద్-బోలారం సబర్బన్ రైలు

హైద్రాబాద్, జనవరి 16

గత నవంబర్ మాసంలో సికింద్రాబాద్- బోలారంలమధ్య కొన్ని సమయాలందు సబర్బన్ రైలు ఆలస్యముగా నడచుటకు కారణం వేగగుణం ఇంజనులను వడపకూడదని ఉన్న ఆంక్షలేనని, ఈ రైలు సమయానుసారం నడుపుటకు తగు చర్యలు తీసికో బడుచున్నవని సెంట్రల్ రైల్వే పారసంబంధ అధికారి శ్రీ బి నబేశన్ తెలియజేశారు. సబర్బన్ రైలు ఆలస్యముగా నడుచుచున్నందున ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అసౌకర్యం ఉన్నటుల డిసెంబర్ 13న ప్రచురించిన విషయం పాఠకులకు విదితమే. (మా వి.)

కార్మిక సంఘాల నమోదు

హైద్రాబాద్, జన 16

గుంటూరు జిల్లా నంబూరులోని జాతీయ పనివారల సంఘం, లిమిటెడ్, కార్మిక సంఘాల చట్టం క్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీయుతులు టి రంగారెడ్డి. ఎస్. బెంజమిన్ గారలు వ్యవహరిస్తున్నారు.

కర్నూలుజిల్లా మార్కాపురంలోని రాష్ట్ర ఫ్యాక్టరీల కార్మిక సంఘం కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ పి. సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. లక్ష్మయ్య.

ముస్లింలు మత సంస్థలలో చేరరాదు

కేంద్రమంత్రి హఫీజ్ మహ్మదు ఇబ్రాహిం సలహా

హైద్రాబాదు, జన 16

ముస్లింలు మత సంస్థలలో చేరరాదని ఏదైనా రాజకీయ సంస్థలలో చేరి పనిచేయడంలో ఎవరికీ అభ్యంతరం ఉండబోదని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం సలహా ఇచ్చారు.

రాష్ట్ర జమయతుల్ ఉలేమా తమ గౌరవార్థం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ దేశ విభజన తర్వాత కీర్తిశేషులు మౌలానా ఆజాద్ లక్నోలో జరిపిన ముస్లిం సదస్సు భారతదేశంలోని ముస్లింలు భవిష్యత్తులో ఎట్టి మత సంస్థలలో చేరరాదని లేక మత సంస్థల ఏర్పరచు కోరాదని తీర్మానించిరని కాని ఇప్పటికి ముస్లింలు కొందరు ఇట్టి సంస్థలతో సంబంధాల్ని పెట్టుకొంటూ ఉండటం దురదృష్టకరమైన విషయమని అన్నారు హఫీజ్ మహ్మద్ ఇబ్రాహిం.

జమయతుల్ ఉలేమా దేశ స్వాతంత్ర్యానికై సేవచేసిన జాతీయ సంస్థఅని ఇట్టి సంస్థలు సాంస్కృతిక తదితర రంగాలలో కృషిచేయాలని సలహాఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లింల అవసరాలపట్లగా ఎరిగి ఉన్నదని తగు సహాయాన్ని చేస్తూనే ఉన్నదని కావున తమ సమస్యల ముస్లింలు రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపుకోవలెనని సలహాఇచ్చారు.

పంజాబ్‌లో గ్రామ పంచాయత్‌లు

3 వేలమంది మహిళాపంచ్‌లు

చండీఘర్, జన 16

పంజాబ్‌లోని 21 కేంద్రాలలో దాదాపు 13వేలమహిళా పంచ్‌లు సర్‌పంచ్‌లు మంత్రులు డిప్యూటి మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. వీరంతా పంచాయత్‌లలోఅప్పు చేసుకోబడిన సభ్యురాండ్రు. గ్రామీణ జీవితములో మహిళలు ప్రధాన పాత్ర వహించి దేశసేవ చేయాలని వీరికి సలహా ఇవ్వబడినది.

కేరళలో మూడుపార్టీల పొత్తు

కొనసాగుతుందని పి. సి. సి. అధ్యక్షుని వివరణ

కాలికట్, జనవరి 16

కేరళలో జరుగనున్న పంచాయతీలు మరియు ఇతర స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ ముస్లింలీగ్ పి. ఎస్. పి. తో కలసియే వ్యవహరించగలదని కేరళ పి. సి. సి. అధ్యక్షులు సి. కె. గోవిందన్ నాయర్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు. గత సంవత్సరం జరిగిన మధ్యాంతర ఎన్నికలలో వలెనే ఈ మూడు పార్టీలు కలిసి కట్టుగా వ్యవహరిస్తాయన్నారు.

సిలోన్ లో ఎన్నికల తేదీ

మార్చి 19 కు వాయిదా

కొలంబో, జనవరి 16

సిలోన్ పార్లమెంటు రద్దుచేసి మార్చి 19 కు ఎన్నికలు జరుపుటకు ప్రధాని శ్రీమతి బండారునాయకే నిర్ణయించారు. ఈ ఎన్నికలు ఫిబ్రవరి 21 కు వాయిదా వేయబడినవి.

రు. 250 కోట్లతో మైసూర్ తృతీయ ప్రణాళిక

విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి వెల్లడి

బెంగ్లూర్, జనవరి 16

మైసూర్ రాష్ట్ర తృతీయ ప్రణాళిక వ్యయం రు. 250 కోట్లు ఉండునట్లు అంతిమంగా నిర్ణయించబడినదని ఇందు కేంద్ర సహాయం రు 140 కోట్ల మేరకు ఉంటుందని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ జెట్టి నేటి ఉదయము ఇచట విలేఖరులకు తెలిపారు.

మంగళూరును గొప్ప నౌకా కేంద్రముగా మార్చుటకు, ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు, రెండురైల్వేల నిర్మాణమునకు కేంద్రమిచ్చుసహాయంపై మొత్తం కాక అధికముగా యుంటుందని జాతీయాభివృద్ధి సమావేశంలో పాల్గొని ఢిల్లీనుండి తిరిగి వచ్చిన జెట్టి చెప్పారు.

కృష్ణా - గోదావరీ నదీ జలాల వివాదమున తన అభ్యంతరములను మైసూర్ ప్రభుత్వం కేంద్రం ముందుంచినదని కేంద్ర న్యాయ శాఖ ఆ విషయమై పరిశీలించుచున్నదని, వివాదమునకు సంబంధించిన రాష్ట్రములను కేంద్రము అతిత్వరలో సమావేశపరచనున్నదని శ్రీ జెట్టి అన్నారు.

కరస్పాండెన్స్ కోర్సులు

న్యూఢిల్లీ, జనవరి 16

ఉన్నతవిద్యాబోధనకై 3వ పరిణాళికా కాలంలో కరస్పాండెన్స్ కోర్సులను సాయంకాలాలలను ఏర్పరచ భారతప్రభుత్వం నిర్ణయించినదని కేంద్ర విద్యామంత్రి డా॥ శ్రీమాలి కేంద్ర విద్యా సలహాబోర్డు 28వ సమావేశంలో వెల్లడి చేశారు.

పాకిస్తాన్‌కు యుగోస్లావియా సహాయం

యంత్ర సామగ్రి రూపంలో

బెల్‌గ్రేడ్, జనవరి 16

10 మిలియన్ డాలర్ల ఖరీదుచేసే యంత్ర సామగ్రిని యుగోస్లావియా పాకిస్తాన్‌కు సరఫరా చేయగలదు. మరో ఐదు మిలియన్ డాలర్ల మేరకు గూడా ఋణానికై యుగోస్లావియాతో ఏర్పాట్ల చేసుకుంటున్నది.

చైనా - పాకిస్తాన్ సరిహద్దు గుర్తింపు

కరాచి, జన 16

పాకిస్తాన్-చైనాల మధ్య సరిహద్దు గుర్తింపునకు చైనా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించినదని పెషావర్‌నందు విద్యార్థుల సభలో మాట్లాడుచూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ మంజూర్ ఖాదిర్ తెలిపారు.

పాకిస్తాన్- చైనాతో సత్సంబంధాలు లిగియున్నదని అప్గానిస్తానుతో మాత్రం కొంత తెడిసిందని ఆయన విలేఖరులడిగిన ప్రశ్నలకు సమాధానముగా చెప్పారు.

లోకకార్యక్షేత్రంపై గోష్ఠి

సంగారెడ్డిలో ఫిబ్రవరి 3నుండి ఏర్పాటు

హైద్రాబాద్, జనవరి 16

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలోగల సంగారెడ్డిలో తొలి లోక కార్యక్షేత్ర విద్వత్ గోష్ఠి ఫిబ్రవరి 3 వ తేదీ నుండి 6 వరకు జరుగుతుంది. భారత సేవక సమాజ్ ఈగోష్ఠిని ఏర్పాటు చేస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో అంగబలంవినియోగం అదనపు ఉద్యోగావకాశాల కల్పనపై ఇది ఏర్పాటు చేయబడుతున్నది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య దీనిని ప్రారంభించగలరని వివిధ స్వచ్ఛంద సంస్థలు మరియు భారత సేవక సమాజపు ప్రతినిధులు 151 మంది దీనిలో పాల్గొనగలరని ఆశింపబడుచున్నది.

సమాజాభివృద్ధి పనులలో ఉత్సాహాన్ని పెంపొందించడానికి అంగబలాన్ని వెలికితేవడానికి భారతసేవక్ సమాజ్ లోక కార్య క్షేత్రం అను పైలెట్ ప్రాజెక్టును అమలు పరుస్తున్నది.

ఫతేమైదాన్‌లో జనవరి 20న

జరుగనున్న ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘ సర్వసభ్య సమావేశము ఫిబ్రవరి 17 నకు వాయిదా వేయబడినది.

దర్శించండి:
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము
హైదరాబాద్.
1961 ఫిబ్రవరి 10 వరకు
అద్భుతమైన గొప్ప నృత్య ప్రదర్శనలు
(క్రీడాకారుల సంక్షేమ ఫెడరేషన్ సహాయార్థం)
పద్మిని & రాగిణి
సినిమా రంగంలో ప్రఖ్యాతి గాంచిన తిరువాన్కూర్ సిస్టర్‌లు
ఎగిబిషన్ థియేటర్ లో
21 మరియు 22 జనవరి 1961 సాయంత్రం 7 గంటలకు
నృత్య ప్రదర్శనలు ఇస్తారు.
ఈ అవకాశాన్ని జారవిడువక భరత నాట్యాన్ని తేలిక నృత్యాలను దర్శించండి.
ప్రవేశ రుసుము: రూ. 25/- 15/- 10/- 5/- 3/-
ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని అజంతా గేటువద్ద ఎడ్వాన్సు బుకింగ్ కలదు.

పంచాయతీలు విధించే ఆస్తిపన్ను

సర్‌పంచ్‌కు గల అధికారాల వివరాలు

హైద్రాబాదు, జనవరి 16

పంచాయతీలు విధించనున్న ఆస్తిపన్నులకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను (రూల్సు) ప్రజలు తెలుసుకొనుటకు వీలుగా యీ నెల 12 న విడుదలైన ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించటం జరిగింది.

ఈ నిబంధనలు, గెజిట్ లో ప్రకటించిన తేదీనుంచి ఆరు వారాల వరకు వాటికి సంబంధించిన ఆక్షేపణలు యేమైనా వస్తే రాష్ట్రప్రభుత్వం స్వీకరించి పరిశీలిస్తుందని వివరించబడింది.

గెజిట్‌లో ప్రచురించబడ్డ నిబంధనల వివరాలు:

పంచాయతీ యిన్సుపెక్టరు తయారుచేసిన (పన్ను వసూలుకు లాయకీ అయిన) ఆస్తుల జాబితా నాధారముగా సర్‌పంచ్ ప్రతిఆస్తికి అంటే దానికి సంబంధించిన వ్యక్తిపై పన్నును నిర్ణయించి విధించే అధికారాన్ని పొందిఉంటాడు.

సాలుసరిగాపొలం లేక యింటిమీద వచ్చే అద్దె లేక కౌలు మొత్తం న్యాయంగా వస్తుందని భావించిన పక్షంలో ఆ మొత్తం లభిస్తున్న ఆస్తులు (ఇల్లు లేక భూమి) పన్ను విధింపునకు అర్హత కలిగినవి.

ఎవరైనా భూమిని కౌలుకు గాని ఇల్లును (అద్దె) బాడుగకు గాని తీసుకొని, తాను మరల మరొకరికి బాడుగకు గాని కౌలుకు గాని యిచ్చే పక్షంలో ఆస్థిని (అద్దెదారుని వద్దనుంచి గాని కౌల్దారునుంచి పరస్పర ఒప్పందముపై పొందిన కిరాయి దారు మొదటి అద్దెదారుకు అద్దెలేక కౌలు సొమ్ము చెల్లిస్తాడు. ఆ మొత్తం ఎక్కువైనప్పటికి అది సాలుసరి అద్దెగానే గుర్తించ బడుతుంది.

పన్నుల విధింపు పుస్తకాలను (ఎస్సెస్ మెంట్సుబుక్సు) పూర్తిగా ప్రతి ఐదేండ్లకు సర్‌పంచ్ సవరించే అధికారం కలిగివుంటాడు మధ్యకాలంలో యీ సందర్భంలో ప్రభుత్వం యేమైనా ఉత్తర్వులు చేయటమంటూ తటస్థిస్తే అప్పుడు పన్నులను ఆయన సవరించటం జరుగుతుంది.

కొత్తగా యిల్లు కట్టడంగాని ఉన్న యింటిని పెంచటం లేక దానినివునర్నిర్మించటం జరిగినచో ఆ కట్టడంపై విధించే పన్ను (లేక అద్దె) పెంచబడుతుంది. ఇంటి యజమానికిగాని, లేక దానిలో కాపురముంటున్న ఆసామికి గాని 15 రోజులలో పన్ను మదింపు చేసినవిషయం తెలియచేయబడుతుంది. సర్‌పంచ్ లేక అధికారి యిందుకు నియోగించ బడుతాడు. అంటే పన్నును హెచ్చింపు (మదింపు చేయడానికన్న మాట) పంచాయతీ ప్రాంతములోని ప్రతివ్యక్తి ఆరు నెలలు పూర్తిఅయినతర్వాత తన ఆస్థిపై విధించబడ్డ పన్నును రానున్న అర్ధ సంవత్సరంనుంచి తగ్గించవలసిందని 30 రోజులలోగా సర్‌పంచ్‌కుపిటిషన్ ద్వారావిన్నవించుకోవడానికిఅవకాశ కలిగిఉంటాడు. ఆ పిటిషన్ లో (రేట్ పేయర్) పన్ను చెల్లించు వ్యక్తి సవరించబడ పన్నుకు సంబంధించిన వివరాలు సకారణంగా తెలుపుకోవలసి వుంటుంది.

సర్‌పంచ్ పన్ను విధించేందుకు కలిగి ఉన్న నిర్ణయం అధికారాలనుపూర్తిగా ఆ పంచాయతీ ఉన్న జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ ఇన్సుపెక్టరు కూడా కలిగి ఉంటారని గెజిట్ లోప్రచురించబడ్డ నిబంధనలలో పేర్కొనబడింది.

తృతీయ ప్రణాళిక

విలేఖరుల గోష్ఠిలో ముఖ్యమంత్రి వెల్లడి

బెంగ్లూర్, జనవరి 16

మైసూర్ రాష్ట్ర తృతీయ ప్రణాళిక వ్యయం రు. 250 కోట్లు ఉండునట్లు అంతిమంగా నిర్ణయించబడినదని ఇందు కేంద్ర సహాయం రు 140 కోట్ల మేరకు ఉంటుందని మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ జెట్టి నేటి ఉదయము ఇచట విలేఖరులకు తెలిపారు.

మంగళూరును గొప్ప నౌకా కేంద్రముగా మార్చుటకు, ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు, రెండురైల్వేల నిర్మాణమునకు కేంద్రమిచ్చుసహాయంపై మొత్తం కాక అధికముగా యుంటుందని జాతీయాభివృద్ధి సమావేశంలో పాల్గొని ఢిల్లీనుండి తిరిగి వచ్చిన జెట్టి చెప్పారు.

కృష్ణా - గోదావరీ నదీ జలాల వివాదమున తన అభ్యంతరములను మైసూర్ ప్రభుత్వం కేంద్రం ముందుంచినదని కేంద్ర న్యాయ శాఖ ఆ విషయమై పరిశీలించుచున్నదని, వివాదమునకు సంబంధించిన రాష్ట్రములను కేంద్రము అతిత్వరలో సమావేశపరచనున్నదని శ్రీ జెట్టి అన్నారు.

దర్శించండి:
అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం
హైద్రాబాద్.
1961 ఫిబ్రవరి 10 వరకు
కోళ్ళ ప్రదర్శనము
1961 జనవరి 23, 24, 25 తేదీలు.
ఎంట్రీలు పంపుటకు ఆఖరి తేది: 20-1-1961
పక్షులను 22-1-1961 తేదీన అంగీకరించ బడును.

రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘం

కార్యవర్గ నిర్ణయాలు

హైద్రాబాదు, జన 16

కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కల సేకరణలో తయారు చేయించ సంకల్పించిన వివరాల జాబితాలో, కులాల వారిగా వాటిని రూపొందించ నిశ్చయించనందుకు, ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం తన అసంతృప్తిని ప్రకటించడానికి వచ్చే నెల 10వ నిరసనదినాన్ని జరుప నిశ్చయించింది.

రాష్ట్రంలో కుల సంఘాలకు చెంది ప్రతిభావ, జనాభా లెక్కల సేకరణ సందర్భంలో వెల్లడయ్యే పూర్తి భోగట్టా రాష్ట్ర సంఘానికి పంపాలని భవిష్యత్తులో అసమాచారం ఉపయోగపడగలదన్న విషయం గుర్తించాలని కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

రాష్ట్ర వెనుకబడ్డ కులాల సంఘ కార్యవర్గం యీ నెల 11వ యిక్కడ శ్రీ గౌతుల్చన్న ఎం. ఎల్. ఏ. అధ్యక్షతన సమావేశమైంది. శాసన సభ, విధాన పరిషత్తులలోని వెనుకబడిన కులాలకుచెందిన సభ్యులు, ప్రముఖులు సమావేశానికి హాజరయ్యారు. సమావేశంలో ఆస్థానకవి శ్రీ శ్రీ పాదకృష్ణమూర్తి శాస్త్రిగారి అస్తమయానికి సంతాపం ప్రకటించబడింది

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వెనుకబడిన కులాల వారికి ప్రభుత్వ శాఖలలో ఉపాధికల్పించే విషయంలో అనుసరిస్తున్న వైఖరిని హర్షిస్తూ ఆయనను అభినందించారు. ఉద్యోగాలు కల్పించే సమయంలో వేర్వేరుగా (హరిజన క్రైస్తవులు, గిరిజనులు) వారి వారి జనాభాసుబట్టి కేటాయింపులు జరగాలని, రాష్ట్ర సంఘ కార్యాలయభవనం హైదరాబాదులో నిర్మించుకోడానికి 10 వేల రూపాయలు గ్రాంటు రూపంలో యివ్వవలసిందని ప్రభుత్వాన్ని సభ్యులు అభ్యర్థించారు.

వచ్చే నెల 4న ఇక్కడ జరిగే అఖిల భారత హరిజన గిరిజన శాసన సభ్యుల మహాసభలలో పాల్గొనుటకు హైద్రాబాదు వస్తున్న కేంద్ర రైల్వే శాఖా మంత్రి శ్రీ జగజీవన్‌రాంకు ఘనంగా సన్మానం చేయడానికి సమావేశంలో నిర్ణయం తీసుకోబడింది.

గ్రామీణ పునర్నిర్మాణ ఆఫ్రేషియా సదస్సు

జనవరి 18 న ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, జన 16

గ్రామీణ పునర్నిర్మాణ ఆఫ్రో-ఆసియా సదస్సును జనవరి 18న రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ ఇచట ప్రారంభిస్తారు.

భారత కృషక్ సమాజ్ ఆధ్వర్యమున నిర్వహింపబడుచున్న ఈ సదస్సులో 24 దేశాలనుండి ప్రతినిధులు పాల్గొంటారు. 1955 లో డా॥ నను అధ్యక్షతన ఇట్టి సమావేశమే టోకియో నగరమున నిర్వహింపబడినది. టోకియోలో తీసుకున్న నిర్ణయ ప్రకారము ఇప్పుడీ సదస్సు భారత దేశములో యేర్పాటు చేయబడినది.

ఈస్థిరమైన తలనొప్పి

శాశ్వతిలోప శమనమునకై వాడు మాత్రలవల్ల నిర్మూలము కాదు.

కావున మీరు

ఏ నేత్ర పరీక్షకుని సలహా పైన పొందుట అవసరము. నేత్రపరీక్షకుడంటే అద్దముల ఎన్నికకు డాక్టర్ లుఖ్తాన్ (నేత్రపరీక్షాకుశలురు) గారితో ప్రతి రోజు 8 గం॥ నుండి రాత్రి 8 గం॥ వరకు సలహా పొందుడు.

జనతా ఆప్టీషియన్

నిజాంహిరోడ్, హైద్రాబాద్. ఫోన్ నెం: 5141.

స్త్రీలకై ప్రత్యేక పర్దాపరిపాటుకలదు కండ్లజోడు కొనువారినుంచి ఫీజు తీసుకొనబడదు.

10 వ వారము

అంజలి పిక్చర్స్

ఋణానుబంధం తెలుగు

శాయ్ టాకీస్

బొల్లారం

రహత్ మహల్

ముషీరాబాద్.

ఆటలు: 6-00, 9-30.

—ఈస్టుఇండియా విడుదల.

Trupix

శార్వరి సం॥ మాఘ శు॥ పాడ్యమి రా. 11-12 ఉత్తరాషాఢ ప. 1-37 సా. వ. 5-7 నుంచి 6-31 వరకు (శాలివాహన శకము: 27-10-1882) 17-1 1961 మంగళవారము

"స్ఫురిత విమానము మీఁదన, మరతతి వేష్టింప రత్న మయభూషణ సుందర దివ్య మూర్తి వెలిఁగెడు, వరునిఁ గలసి పరమ సౌఖ్య వైభవ మెసఁగన్."

— భారతము (శాంతి)

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 జనవరి 17

మంగళ వారము

దేవస్థానాల సమస్యలు

మన దేశములోని దేవస్థానాల సమస్యలను పరిశీలించి తగు సూచనలను గావించుటకు నివేదికను సమర్పించుట కొరకు భారత ప్రభుత్వము శ్రీ సి.పి. రామస్వామి అయ్యర్ గారి అధ్యక్షతన ఒక సంఘమును యేర్పాటు గావించినది. దేవస్థానాల ఆస్తుల నిర్వహణ విధానమును పరిశీలించి తగు సలహాలను యిచ్చుటకును, వాని ఆదాయము పెరుగుదల విధానాలను సూచించుటకును యీ సంఘము కోరబడినది. ఈ సంవత్సరాంతము వరకు యీ సంఘము తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించగలదని తెలియుచున్నది. ఇప్పటి వరకు యీ సంఘము కాశ్మీరు, కేరళ, రాజస్థాన్ మొదలైన ప్రదేశాలలో పర్యటన గావించి అక్కడి సంస్థలను పరిశీలించి యున్నది. ఈ సంఘము ఆంధ్రప్రదేశ్‌కు గూడ వచ్చినది. ఈ సంఘములో నియుక్తులైన సభ్యులందరును దేవాలయాల సమస్యలను బాగుగా పరిశీలించిన విజ్ఞులై యున్నారు. శ్రీ సి.పి. రామస్వామి అయ్యర్ వంటి విద్వాంసుడు, వేదాంతవేత్త, మేధావి అపారమైన పరిపాలనానుభవము కలిగిన సమర్థుడు, యీ సంఘానికి అధ్యక్షులుగా నుండుట మిక్కిలి సంతోషకరమైన సంగతి. మనదేశ సమస్యలు శ్రీ రామస్వామి అయ్యర్ గారికి కరతలామలకములై యున్నవి. ఏ సమస్యను పరిశీలించినప్పటికిని దానికి సమగ్రతను ఆపాదించగలదక్షులు రామస్వామి అయ్యర్ గారు. ఆంధ్రప్రదేశ్‌లోని యాదగిరి లక్ష్మీనృసింహస్వామి దేవాలయ సందర్శనానంతరము పత్రికా విలేఖరులతో మాట్లాడుచు వారు తెలిపిన సంగతులు దేవాలయాలను గూర్చి, దేవాదాయాలను గూర్చి వారికిగల సంపూర్ణ విజ్ఞానమునకు నిదర్శనములై యున్నవి. ఈ సంఘము నివేదిక చాలవిలువ గలదిగా నుండునని నిస్సందేహముగా చెప్పవచ్చును.

భారత దేశములో పుణ్యక్షేత్రాలు అసంఖ్యాకములై యున్నవి. ఈ పుణ్యక్షేత్రాలను దేవాలయాలను ప్రతి రాష్ట్రములోను మనము సందర్శించవచ్చును. ఈ దేవాలయాల నిర్వహణకు ప్రత్యేకమైన ఆస్తులు కేటాయించబడి యున్నవి. వాని నిర్వహణలోగల లోపాలను నివారించి, సమస్త దేశములో ఒకే విధమైన పద్ధతి ప్రకారము దేవాలయాల అభివృద్ధికి కావలసిన చర్యలను తీసికొనుట మిక్కిలి అవసరము. కొన్నిసందర్భాలలో దేవాలయాల ఆస్తులు, వారసత్వరీత్యా వానికి ధర్మకర్తలైన వారిచేతను, ఇతర విధాలుగా దేవాలయాలనిర్వహణను స్వాధీనము గావించుకొనినవారిచేతను దుర్వినియోగము చేయబడుచున్న నిదర్శనాలు మనయెదుట నున్నవి. అర్చకులైన వారికి కర్తవ్య నిర్వహణకు కావలసిన శిక్షణలేని దృష్టాంతములు మనయెదుట నున్నవి. తాముపఠించు మంత్రాలను సరిగా ఉచ్చరించలేని తాళ్లాణములు, ఆమంత్రాలకు అర్థము తెలియని ఉదాహరణలు మనముందు యెన్నియో గలవు. శ్రీ సి.పి. రామస్వామి అయ్యర్ గారు పత్రికా విలేఖరులతో మాట్లాడుచు యీ సమస్యలను గూర్చి ప్రస్తావించియున్నారు. వారుతమసంఘము నివేదికలో యీవిషయమైవిలువగల సూచనలను చేయగలరని ఆశించవచ్చును. అర్చకులు అహంకార పూరితులుగా నుండుట మంచిది కాదనియు, వారుదేవాలయములను సందర్శించువారి పట్ల నమ్రతతో వ్యవహరించవలసియుండుననియు శ్రీ రామస్వామి అయ్యర్ గారు చేసిన ఉద్ఘాటన గమనించదగియున్నది.

మన దేశములో ఆధ్యాత్మిక చింతన పెరుగవలసిన ఆవశ్యకతను గూర్చి శ్రీ రామస్వామి అయ్యర్ గారు చేసిన సూచన మిక్కిలి ముఖ్యమైనది. ఈనాడు మన దేశములోని పరిస్థితులను గమనించినప్పుడు నైతిక శీలము మరియు ఆధ్యాత్మిక చింతన వ్యాప్తి చెందవలసిన అవసరము అత్యంతముగా కనుపించుచున్నది. ఇతరరంగాల్లో మనము యెంత అభివృద్ధి గావించినప్పటికిని, యెన్నివిజయాలు సాధించినప్పటికిని, ఆధ్యాత్మిక చింతన లేకపోయినచో ఆ యభివృద్ధి, ఆ విజయాలు బూడిదలో పోసిన పన్నీరు కాగలవు. ఒక్కమారు భారత దేశ చరిత్రను పరిశీలించినప్పుడు మన దేశములో ధర్మానికి గ్లాని కలిగిన ప్రతి సందర్భము నందును ఆధ్యాత్మిక ప్రభావము కలిగిన మహనీయులు అవతరించి, ధర్మ సంస్థాపనకృషి గావించినసత్యము వెల్లడియగుచున్నది, జాతిపిత గాంధీ మహాత్ములు యీ విధమైన మహనీయులలో నొకరు. ఆధ్యాత్మిక చింతనలేని ఐహికాభివృద్ధి నిష్ప్రయోజనమైనది. కావున ఆధ్యాత్మిక చింతనలో ఆసక్తి పెరుగుటకు తగుశ్రద్ధదీసికొనవలసి యుండును.

53 చేతి గడియారాల దొంగ రవాణా

సుల్సార్ స్టేషన్‌లో ఒక స్త్రీ నిర్బంధం

సూరత్, జనవరి 16

రు. 7,500 విలువగల 53 చేతి గడియారాలను దామన్ నుండి దొంగతనముగా భారత భూభాగంలోకి చేరవేయుచున్న ఒకస్త్రీ నుండి సుల్సార్ రైల్వే స్టేషన్‌లో కస్టమ్స్ పోలీస్ నిన్న హస్తగతం చేసుకున్నది. ఆస్త్రీని పోలీసువారు నిర్బంధంలో ఉంచారు.

బొంబాయిలో అగ్ని ప్రమాదం

వందకు పైగా పూరిళ్లు దగ్ధం, రెండు వందల మందికి నిరాశ్రయత

బొంబాయి, జన 16

బొంబాయిలోని మస్జిద్‌బందర్ సమీపమున నూరుకు పైగా పూరిండ్లు గత రాత్రి అగ్ని ప్రమాదానికి గురియైనవి. అగ్ని ప్రమాద ఫలితంగా 2 వందల మంది నిరాశ్రయులయ్యారు. అగ్ని ప్రమాదం జరగటానికిగల కారణం ఉహాకతీతంగా ఉన్నది.

తృతీయ ప్రణాళికలో ప్రాథమికోపాధ్యాయులకు రు. 50 కనీస వేతనం

వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రణాళికాసంఘ సూచన

న్యూఢిల్లీ, జనవరి 16

ప్రాథమికోపాధ్యాయులు తమ విధిని సక్రమముగా నిర్వర్తించుటకు వారి సాంఘిక, ఆర్థికస్థాయి సభివృద్ధి చేయుట చాలా అవసరమని, కనుక అట్టి అభివృద్ధి సాధనకై కృషిచేయాలని ప్రణాళికా సంఘ సభ్యులు శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఇచట కోరారు.

ప్రాథమిక విద్యపై నేర్పాటు చేయబడిన సమావేశములో మాట్లాడుచు వారింకా ఇలా అన్నారు:

"తృతీయ ప్రణాళికాంతమునకు 6-11 యేండ్ల వయస్సుగల బాలలందరికి నిర్బంధ ప్రాథమిక ఉచిత విద్యను ప్రవేశ పెట్టాలని భారత ప్రభుత్వము నిశ్చయించింది. అధిక సంఖ్యాకులగు ప్రాథమిక ఉపాధ్యాయులు తమ విధులను సక్రమముగా నిర్వర్తించిననే ఇది సాధ్యమగును. తృతీయ ప్రణాళికా కాలములో అన్ని రాష్ట్రములందు శిక్షణ పొందిన ప్రాథమికోపాధ్యాయుల కనీస వేతనము (కరువు, తదితర జీవన భృతులు శాక) రు. 50 వరకు పెంచాలని ప్రణాళికాసంఘ విద్యా విషయక సంఘము రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది.

వివిధ రాష్ట్రములందలి ప్రాథమికోపాధ్యాయుల స్థితి గతులను ప్రణాళికాసంఘంవరిశీలించుచున్నదని, వారి కనీస వేతనస్థాయిని పెంచుటకే సంఘ మీపనిని చేపట్టినదనికూడ శ్రీ శ్రీమన్నారాయణ్ తెలిపారు.

బాలల సంక్షేమమునకు రు. 20 కోట్లు

3 వ ప్రణాళికా కాలంలో వెచ్చింపనున్నట్లు

శ్రీ శ్రీమన్నారాయణ్ వెల్లడి

న్యూఢిల్లీ, జన 16

తృతీయ ప్రణాళికా కాలంలో పిల్లల సంక్షేమమునకు ప్రత్యేక శ్రద్ధ వహించ ప్రణాళికా సంఘము నిర్ణయించిందని శ్రీ శ్రీమన్నారాయణ్ నిన్న ఇచట తెలిపారు.

బాల సహయోగ్ వార్షిక సమావేశములో మాట్లాడుచు దేశ వివిధ భాగములందు స్వచ్ఛంద సేవాసంస్థల ద్వారా పిల్లల సంక్షేమ పథకాలకై ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడిన తెగల పిల్లల సహాయార్థం దాదాపు రు. 20 కోట్లు వెచ్చించుటకు అంచనా వేయబడినదని, తృతీయ ప్రణాళికా కాలంలో నిర్బంధ ప్రాథమిక ఉచిత విద్యకై ప్రత్యేకించబడు రు. 180 కోట్లు కాక ఈ పై మొత్తం వినియోగించబడగలదని శ్రీ శ్రీమన్నారాయణ్ తెలిపారు.

తెలివిగల పిల్లలకు తమతమ తల్లిదండ్రులు ఆర్థికంగా వెనుకబడియున్నంత మాత్రాన విద్యావకాశాలు, తదితర సౌకర్యాలు లభించకుండ యుండగూడదని నెహ్రూ మిక్కిలి శాపత్రయపడుచున్నారు. కనుకనే బాలల విద్యాభివృద్ధి, తదితర సంక్షేమమునకై ప్రణాళికా సంఘము భారత ప్రభుత్వము వివిధ పథకాలను చేపట్ట నిశ్చయించిందని శ్రీ శ్రీమన్నారాయణ్ అన్నారు.

భావనగరు ఖాది, గ్రామోద్యోగ ప్రదర్శనం

8 1/2 లక్షల జనులచే సందర్శన

భావనగర్, జనవరి 16

భావనగర్ ఖాది, గ్రామోద్యోగ ప్రదర్శనను దాదాపు 8 1/2 లక్షల ప్రజలు దర్శించారని నిన్న విడుదల చేసిన పత్రికాప్రకటనలో పేర్కొనబడింది.

66వ కాంగ్రెసు మహాసభ సందర్భముగా భావనగరులో నేర్పాటు చేయబడిన యీ ప్రదర్శన తుదిరోజు ఉత్సవము నిన్న శ్రీ బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన జరిగినది. వివిధ స్టాళ్ళకు ప్రదర్శనాసంఘముపట్టాలను బహూకరించింది

గంగానదిలో 3 లక్షల మంది సంక్రాంతి స్నానం

అలహాబాద్, జన 16

మొన్న మకర సంక్రాంతి సందర్భంగా ఇచట పవిత్ర సంగంలో నిన్న దాదాపు 3 లక్షల మంది నదీ స్నానం చేశారు.

గంగా, యమున, సరస్వతి నదులు కలియునట్టి ఈ సంగము హిందువులకు మిక్కిలి పవిత్రమైనది.

చుట్టు ప్రక్కలనుండి ఇచటికి వచ్చిన లక్షమంది యాత్రికులు రాత్రి అంతా చలికి ఒడికుచు జాగరణ చేశారు.

లావోస్‌పై 3 రాజ్యాల సమావేశం

14 రాజ్యాల సమావేశమునకన్న శీఘ్రఫలిత మివ్వగలదని నెహ్రూ అభిప్రాయం

ఫ్నామ్‌పెన్, (కాంబోడియా) జనవరి 16

లావోస్ సందలి విషమ పరిస్థితిని తొలగించుటకు శీఘ్రచర్యలవసరం. కాంబోడియా ప్రతిపాదించిన 14 రాజ్యాల సమావేశముకంటె 8 దేశాల సభ్యత్వంగల అంతర్జాతీయ అదుపు సంఘ సమావేశమును యేర్పాటు చేయుట సమస్య పరిష్కారమునకు సులభమార్గం కాగలదని శ్రీ నెహ్రూ 14 రాజ్యాల సమావేశమునకై కాంబోడియా చేసిన ప్రతిపాదనకు సమాధానమిస్తూ తెలియజేశారు.

"మేము బ్రిటన్, రష్యాలను లావోస్ లో సమావేశమగుటకు సలహానిచ్చాం. ఇదియే కార్యరూపం దాల్చిన 14 రాజ్యాల సమావేశమునకు తొలిమెట్టు కాగలదు" అని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

జాన్ కెన్నడి ఆస్తి

ఫ్లారిడా, జన 16

అమెరికా అధ్యక్షులుగా ఎన్నుకోబడనున్న జాన్ కెన్నడి ప్రయివేటు పరిశ్రమయందలి తన మొత్తము వాటాలను విక్రయించి ద్రవ్యమును బెజరీలోను ఇతర ప్రభుత్వ బాండ్ల రూపంలోను ఉంచినట్లు 8 రోజుల క్రితం ప్రకటించబడినది.

అధ్యక్ష స్థానమాక్రమించిన పిదప అవినీందలు రాకుండుటకై శ్రీ జాన్ కెన్నడి యీచర్య తీసికొన్నారట.

ప్రభుత్వ బాండ్లేకాక వాషింగ్టన్, హ్యాన్నిన్ పోర్టులందు 2 గృహాలు, తమ తండ్రిద్వారా తనకు, సోదరులకు, సోదరిణులకు లభించిన ద్రవ్యం జాన్ కెన్నడి ప్రస్తుత ఆస్తి అని శ్రీ కెన్నడి ప్రెస్ అధికారి ప్రియేరి సాలింజర్ అన్నారు.

భారతకళ అక్షమాల వంటిది

డా. రాజేంద్రప్రసాద్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 16

భారతకళలు ఒకదారమున పొందుపరచబడిన కాంతి, సౌందర్యయుత అక్షములవంటిదని రాజధానిలో అంతర్జాతీయ కళాకళి కేంద్రము నారంభిస్తూ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ అన్నారు.

ఈ కేంద్రము కళాకళి కళను పునరుద్ధరించి అభివృద్ధి చేయుటకు ఉద్దేశించి ప్రారంభింపబడినది.

ఒకద్వీపమును వెలిగించి కేంద్రము నారంభిస్తూ భారతీయ సంస్కృతి దేశ వివిధ భాగములందు రకరకాల కళల రూపములో వ్యక్తపరచబడినదని, అయినా వాటన్నిటికి మూలమువురాణములేనని డా॥ ప్రసాద్ తెలిపారు.

కేరళ రాష్ట్రమునకు చెందిన యీ పురాతన కళను బాత్తరాహులు కూడ తెలిసికొనాలను ఉద్దేశంతో పై కేంద్రము ఢిల్లీలో ప్రారంభించబడినది.

కేంద్రాధ్యక్షులు సర్దార్ పణిక్కర్ రాష్ట్రపతికి స్వాగతంచెపుతూ కళాకళి కళనుగూర్చియు, కేంద్ర ఉద్దేశాలను గూర్చియు వివరించారు.

తాబేలు మాంసమువల్ల ముగ్గురిమృతి

ట్యూటికార్న్, జనవరి 16

ఇద్దరు పిల్లలతో సహా మొత్తము ముగ్గురువ్యక్తులు శనివారం నాడు తాబేలు మాంసముతిని మరణించారు. మాంసమును తిన్న యితర అయిదుగురు వ్యక్తులు వైద్యశాలలో చికిత్స పొందుచున్నారు. తాబేలు మాంసము ఈ ప్రాంతమువారికి ప్రియకరమైనదే.

భోస్నీర్‌లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ ఎన్నికలు

హైదరాబాదు, జన 16

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘ రాష్ట్ర కౌన్సిల్ ఫిబ్రవరి 5 న భోస్నీర్‌లో సమావేశమై 1961 సంవత్సరమునకు కార్యవర్గమును ఎన్నుకుంటుంది.

గవర్నర్ ఆదిలాబాద్ జిల్లా పర్యటన

ఆదిలాబాద్, జనవరి 16

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ ఆదిలాబాద్ జిల్లా పర్యటనను ముగించుకొని హైద్రాబాదుకు తిరిగి వెళ్ళారు.

ఈపర్యటన సందర్భమున గవర్నర్ ఆదిలాబాద్ పరిషత్, మధోల్ సమితి సభ్యుల సమావేశములందేకాక రెండు చోట్ల నేర్పాటు చేయబడిన బహిరంగ సభలందుకూడ ఉపన్యసించారు.

హైద్రాబాదు - నాగపూర్ రోడ్డు నందలి కుంతల జలపాతమును సోమేశ్వర ఆలయమును దర్శించారు.

కుంతలలో గవర్నరు ఆదివాసుల సమావేశములో మాట్లాడుచు హెచ్చు తాలూకాలను ఏజన్సీ ప్రాంతాలుగా ప్రకటించు విషయాన్ని పరిశీలించుట ప్రభుత్వమును కోరుతానని చెప్పారు. గవర్నరు పోచర జలపాతమునుకూడ దర్శించారు

పంచవర్ష ప్రణాళిక సప్తాహం

శ్రీ కె. వి రంగారెడ్డి ఆభిభాషణ

హైద్రాబాదు, జనవరి 16

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో వ్యవసాయోత్పత్తుల నధికతరం చేయవలసిన అవసరమెంతైనా ఉన్నదని రిసెర్చ్ శాఖామంత్రి (ఉపముఖ్యమంత్రి) శ్రీకొండా వెంకట రంగారెడ్డి ప్రణాళిక ప్రచార సప్తాహ సభలో నిన్న మాట్లాడుతూ అన్నారు. ఈసభ భారత కృషిక్ సమాజ్ ఆధ్వర్యాన యేర్పాటు చేయబడింది. సమాజ్ కార్యదర్శి శ్రీ పులిజాల హనుమంతరావు అతిథులకు స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంలో నిన్నటిదినం వ్యవసాయానికి ప్రాధాన్య మివ్వబడింది. మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి సభకు అధ్యక్షత వహిస్తూ, రైతాంగానికి ప్రభుత్వం సహాయమందచేయడానికి ఎన్నో విధాల కృషి చేస్తున్నప్పటికిదానికి అనువైన నియమ, నిబంధనలు కొరవడినందున, కృషి ఫలితాన్ని రైతు సోదరులు అనుభవించలేకపోతున్నారని చెప్పారు.

కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక ప్రచార శాఖలకు చెందిన ప్రాంతీయ అధికారి శ్రీ చావలి వెంకటహనుమంతరావు వందన సమర్పణ చేయుటకు ముందు మాగంటి బాపినీడు, ఎస్. చెన్నారెడ్డి, బాగారెడ్డి మున్నగు ప్రముఖులు సభలో ఉపన్యసించారు.

జమ్మూ, కాశ్మీర్ జాతీయ పక్షుల లీనీకరణ

అభ్యుదయ శక్తులను బలపరచగలదని బక్షీ గులాం వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 16

డెమోక్రాటిక్ నేషనల్ కాన్ఫరెన్స్, నేషనల్ కాన్ఫరెన్స్ రెండు విలీనమగుటచే జమ్మూ, కాశ్మీర్‌లో అభ్యుదయ శక్తులకు బలము చేకూరగలదని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులాం నిన్న ఇచట విలేఖరులతో ముచ్చటిస్తూ అన్నారు.

భారతజాతీయ కాంగ్రెస్ శాఖ స్థాపనావసరము లేనేలేదని, ప్రస్తుత నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్‌తో దగ్గరి సంబంధం కలిగియుందని ఒక ప్రశ్నకు జవాబిస్తు శ్రీ బక్షీ తెలిపారు

రెండవ ప్రణాళికా కాలంలో తలపెట్టబడిన అభివృద్ధుల సాధించబడినవని, తృతీయ ప్రణాళికా కాలంలో లక్షుపరిశ్రమలకు ప్రాముఖ్యత ఇవ్వబడునని, రాష్ట్రంలో యాత్రికులకై హెచ్చు సౌకర్యాలు కల్గించబడుతున్నాయని, గత సంవత్సరం దాదాపు 70 వేలమందియాత్రికులు కాశ్మీర్‌ను దర్శించారని, జమ్మూను రైల్వే మార్గము ద్వారా భారత దేశంతో కలుపు విషయం చర్చించబడుచున్నదని శ్రీ బక్షీ గులాం చెప్పారు.

భారతదేశంలో కుష్ఠు రోగ నివారణ

అంతర్జాతీయ సంఘ సహాయం

న్యూయార్క్, జనవరి 16

62 దేశాలు, ప్రాంతము లందలి పిల్లల ఆరోగ్య, సంక్షేమ పథకాలకు 16 మిలియన్ల డాలర్లకుపైన సహాయ మిచ్చుటకు అంతర్జాతీయ పిల్లల నిధి అధిష్ఠాన సంఘం నిన్న ఆమోదం ప్రకటించింది. భారతదేశంలో కుష్ఠు రోగ నివారణ కూడ ఈ సహాయమును పొందగలదు.

బొమ్మూరు జమీన్ ఎస్టేటు

హైద్రాబాద్, జన 16

తూర్పు గోదావరి జిల్లాలోని బొమ్మూరు (ఎ) జమీన్ ఎస్టేటుకు సంబంధించి, అదనపు అడ్వాన్సు నష్టపరిహారంక్రింద రు. 258 ల మొత్తాన్ని రాజమండ్రిలోని జిల్లా జడ్జి, ఇ.ఎ.టి. వద్ద 1960 అక్టోబరు 13 వ తేదీన ప్రభుత్వం పక్షాన తానుడిపాజిటుచేసినట్లు సెటిల్మెంట్స్ డైరెక్టరు ప్రకటించారు.

అస్సాంలో సంవత్సరమునకు 50 మిలియన్ల సహజ వాయువు లభ్యం

1964-65 నుండి వివిధపరిశ్రమలకై వినియోగించనున్నట్లు ఒక అధికారివెల్లడి

షిల్లాంగ్, జన 16

అస్సాం జిల్లా లక్ష్మీపూర్ ఈశాన్య పర్వత ప్రాంతమునందున్న సహోర్ కతియా, రానున్న 5 సంవత్సరాలలోసహజవాయువుపై ఆధారపడు పరిశ్రమలకేంద్రంగా అభివృద్ధి చెందగలదు చమురుతో పాటు సహజ వాయువుకూడ ఇచట కనుగొనబడినది. 1964-65 నుండి సంవత్సరమునకు 50 మిలియన్ల ఘనపుటడుగుల వాయువు ఇచట లభ్యము కాగలదని, దీని సంపకమునకై ఒక ప్లాంటును నిర్మించ అస్సాం ప్రభుత్వం సౌస్టెల్లె అను ఫ్రెంచి సంస్థను సూచించిందని ఒక అధికారి చెప్పారు.

తృతీయ ప్రణాళికాంతమువరకు వివిధ పరిశ్రమలకయి రు. 45 కోట్లు ఇచట వ్యయపరచవచ్చునికూడఆయన తెలిపారు. సహజవాయువు ఈసంవత్సరాంతమునకే లభ్యమయినా 1964-65 నుండియే దానిని ఉపయోగిస్తారని ఆ అధికారి అన్నారు.

ఫ్రెంచి సంస్థ సలహానిచ్చుచే కాళ, వాయు సంపక ప్లాంటు నిర్మాణమున కవసరమగు వస్తువులను సరఫరాచేస్తుందట.

ఇచట లభించువాయువులో 9మిలియన్ల ఘనపుటడుగులు ఎరువులఉత్పత్తికయి వినియోగిస్తారు. ఎరువులఫ్యాక్టరీని రు. 16 కోట్ల ఖర్చుతో భారత ప్రభుత్వమే నిర్మిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వము రు 9 కోట్లను వెచ్చించి విద్యుత్ ఉత్పాదక కేంద్రమును నెలకొల్ప సంకల్పించింది. ఈ కేంద్రమునకు 5 మిలియన్ల ఘనపుటడుగుల వాయువు అవసరం.

మిగిలినవాయువును అనుమతి పొందిన ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు విక్రయిస్తారట. ఈ పారిశ్రామికవేత్తలు రబ్బర్, ప్లాస్టిక్ ఫర్నేస్‌బ్లాక్ ప్లాంటులను విదేశీసంస్థల సహాయంతో నిర్మిస్తారు.

'పానిపట్' ద్వితీయ శతాబ్ద్యుత్సవాలు

నానాఫర్నవీస్ జాబులప్రచురణ ప్రసక్తి

హైద్రాబాద్, జనవరి 16

'పానిపట్' యుద్ధ ద్వితీయ శతాబ్ద్యుత్సవాలు యిక్కడ స్థానికమరాటి వికాస్ మండలి ఆధ్వర్యాన నిన్న జరిగాయి. సెంట్రల్ రికార్డుల మాజీ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎం. జోషి కార్యక్రమాలకు అధ్యక్షత వహించారు.

ఆయన తన ప్రసంగంలో యిలా అన్నారు: "1761 జనవరి 14న ఆఖరు సారిగ మూడవ పర్యాయం పానిపట్టు వద్ద యుద్ధం జరిగింది అఫ్ఘనిస్తాన్ వైపునుంచి వచ్చే విదేశీయుల దాడులను అరికట్టే విషయంలో మహారాష్ట్రులు విజయాన్ని సాధించగలిగారు. ఈఘట్టం భారత దేశ చరిత్రలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించుకొన్నది. చరిత్రలో పేర్కొన్న అంశాలదృష్ట్యా దేశరక్షణకొరకు 8 వేల మంది మహారాష్ట్ర సైనికులు యుద్ధంలో ఆహుతి అయినట్లు కనపడుతున్నది. పానిపట్టు (కురుక్షేత్రం) వద్ద ఒక ఆంగ్లేయునిచే యీ వీరుల సంస్మరణార్థం ఒక చిహ్నాన్ని నెలకొల్పాడు. అటు ప్రక్కకు వెళ్ళిన ప్రతి యాత్రికుడు యీ స్మారక చిహ్నాన్ని దర్శనం చేసుకొంటాడని" శ్రీ జోషి ప్రసంగాన్ని ముగించారు.

తర్వాత శ్రీ జి. డి. చెకాలె మాట్లాడుతూ సంగ్లీ రాజాసాహెబ్ నానాఫర్నవీస్ ఉత్తరప్రత్యుత్తరాలను ప్రచురిస్తున్నారని, ఫర్నవీస్, శ్రీ వాసుదేవరావు దేశ్‌ముఖ్‌కు ప్రధానిగా వ్యవహరించారని అన్నారు. శ్రీ విజయకుమార్ దేశపాండే ఉపన్యసించిన అనంతరం జాతీయగీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.

సూరత్‌లో గాలిపటాల వేట

ఒకరి మృతి 4 గురికి గాయాలు

సూరత్, జనవరి 16

మకర సంక్రాంతి ఉత్సవ సందర్భముగా సూరత్‌లో గాలిపటాలు ఎగురవేయుటలో ఒక 4 సంవత్సరాల బాలుడు మరణించుటేకాక నలుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

తెగిన గాలిపటాలవేటలో ఈపిల్లలు మేడలపైనుండి క్రింద పడ్డారట. తత్ఫలితముగా గాయపడిన 5గురిలో ఒకడు మరణించాడు.

రు. 4.3 కోట్లు యు. ఎస్. ఋణం

ఒక భారతీయ ప్రైవేటుసంస్థకు

న్యూఢిల్లీ, జన 16

ట్రిక్కులుప్యాసెంజరుకార్లుఉత్పత్తి చేసే ప్రీమియర్ ఆటోమొబైల్స్ అను ప్రైవేటు భారతీయ సంస్థకు యునైటెడ్ స్టేట్సు అభివృద్ధి నిధి వారు రు. 4.8 కోట్ల మేరకు ఋణసహాయాన్ని ఇస్తున్నారు.

వైద్య విద్యార్థుల హాస్టలు దినోత్సవం

హైదరాబాద్, జనవరి 16

విద్యార్థులు తమ పఠితను పెంపు చేసుకొనుటలోను, ఆరోగ్యాలను అదుపులో వుంచుకోవటంలోను వారు తగినంత శిక్షణపొందాలని మొన్న ఇక్కడ రాష్ట్ర ఆరోగ్య శాఖా మంత్రి ఉస్మానియా విశ్వవిద్యాలయం వైద్య కళాశాల విద్యార్థుల వసతి గృహ దినోత్సవాలకధ్యక్షతవహిస్తూసలహాఇచ్చారు

ఆయన యింకా మాట్లాడుతూ ప్రస్తుతం వైద్య విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వసతి గృహానికి అదనపు అద్దెలను చెల్లించుకోకుండా వారిని మినహాయించటం జరిగిందని చెప్పిందారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా॥ ఎల్. చంపతి రావుడు విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాల వార్డెన్‌లో ప్రసంగించిన తర్వాత హాస్టల్ కార్యదర్శి శ్రీ డి. విద్యాసాగర్ వార్షికనివేదిక నందచేశారు. మహిళావిద్యార్థులవసతి గృహ కార్యదర్శిని శ్రీమతి అన్నపూర్ణ

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

బుధవారం జనవరి 18

406.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ 6.40 భక్తిరంజని: 7.00 తె-వా, 7-15 పేరి సుబ్బారావు: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-15 క్రికెట్ కామెంటరీ 12-20 విరామ సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము. (విజయవాడనుండి రిలే) 1-00 మహిళా సమాజం, 1-30 కె. డి. కటీకర్: ఖయాల్ దేశ్‌కర్ 1-50 తె-వా, 2-00 వాద్య సంగీతం 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 క్రికెట్ కామెంటరీ, 3-20 వాతావరణ సూచన, 3-45 ఉన్నత పాఠశాలకు. 4-15 క్రికెట్ కామెంటరీ, 4-40 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు. 6-15 ఉర్దూ కార్యక్రమము 7-00 తె-వా, 7-15 తెలుగూకే అభ్యుదయకావ్య (హిందీ) 7-30 "వార్తావాహిని" 7-40 విరామ సంగీతం 7-45 తృతీయ ప్రణాళిక ఆర్థికాభివృద్ధిప్రసంగము 7-55 డాక్యుమెంటరీ చిత్రాలసమీక్ష 8-00 నాటిక (మద్రాసునుండి రిలే) 9-30 హైద్రాబాద్‌లో గాజుఅఉత్పత్తి 8-40 విరామ సంగీతం 8-45 కె. డి. కటీకర్: ఖయాల్ శుద్ధకల్యాణ్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 పటేల్ స్మారకోపన్యాసాలు (ఢిల్లీనుండి రిలే) 10-00 కె.డి. కటీకర్: ఖయాల్ మరు బిహాగ్ 10-15 వాతావరణ సూచన ప్రసారసమాప్తి.

హాయిద్రాబాదు -బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె. 8.45 ప్రసార సమాప్తి.

50.83మీ(5720 కిలోసై)

మ॥ 10-55 హైదరాబాద్ ఎ వలె, 2-10 నాదస్వరం 2-20 పేరి సుబ్బారావు: వయొలిన్ 2-50 హైద్రాబాద్ ఎ వలె 4-40 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె. 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 సంగీత నాటక గీతాలు 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-09 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, హైదరాబాదునుండి రిలే) 7-00 తె. వా. 7-15 హైదరాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం.వా 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 ముత్తులక్ష్మి మాధవన్ 1-50 తె.వా. 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-30 శ్రోతలు కోరిన పాటలు 8-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్‌నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే), 7-40 లలితసంగీతం: జి సరోజిని 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే) 8-30 ప్రబుద్ధభారతి 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: జి. సరోజిని 9-30 పటేల్ స్మారకోపన్యాసాలు (ఢిల్లీనుండి రిలే), 10-15 ముత్తులక్ష్మి మాధవన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

రు. 6/- రిస్ట్ వాచ్



15 జువల్సు రిస్టు వాచ్ వైద్యనిస్టంతో 10 సంవత్సరములగ్యారంటి

యివ్వబడినట్టిది రు. 6/- లకే లభించును.

పోస్టేజి రు. 1-25 అదనం.

నోటు:- సరైన అడ్రసును ఇంగ్లీషు పెద్ద అక్షరములలో వ్రాయండి.

London Trading Agency' (G.P.) P. O. A. T. Mill DELHI.

నేటి రాత్రి నేటి రాత్రి

ఎ. వి. ఎమ్స్. సాంఘికచిత్రము.

బిందా

(హిందీ)

ప్రభాత్ అలంకార్

హైదరాబాద్ సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15 9-30

ప్రతిరోజు ఉదయం 10-0 నుండి 1-0 గం॥ మరియు ఆటల సమయములలో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

—కర్నాటక్ ఫిల్మ్స్ లిమిటెడ్ విడుదల.

(Bahar)

రాజభవన్ వార్తలు

హైదరాబాద్, జనవరి 16

రాష్ట్రపతి నిన్న ఉదయం రాజభవన్‌లో శ్రీ త్రిలోక్ సింగ్ సుప్రాం, శ్రీ జస్వాన్ ఆజాద్ (ఢిల్లీ)లను కలుసుకున్నారు.

సాయంత్రం గవర్నర్ శ్రీ సచార్, సికింద్రాబాదు గుజరాతీ హైస్కూలులో జరిగిన రమణమహర్షి 81 వ జన్మదిన ఉత్సవములకు అధ్యక్షతవహించారు. శ్రీమతి లలితా సచార్ కూడ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

తర్వాత గవర్నరు దంపతులు పంజాగుట్టకు వెళ్ళి, అక్కడ జరిగిన నాన్ బ్రహ్మణ్ కుమార్తె వివాహానికి హాజరైనారు.

ఎక్సైజు శాఖోద్యోగుల న్యాయమైన కోర్కెలు

సానుభూతితో పరిశీలించబడునని

శ్రీ గోపాల్ రెడ్డి వెల్లడి

విజయవాడ, జన 16

వేతనము, ప్రమోషన్ల విషయములో కేంద్ర ఎక్సైజుశాఖ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వము అంగీకరించగలదని కేంద్ర ఆర్థిక, పౌరవ్యవహారాల మంత్రి శ్రీ బెజవాడ గోపాల్ రెడ్డి నిన్న ఇచట కేంద్ర ఎక్సైజుశాఖ ఉద్యోగులకు చెప్పారు.

శ్రీ గోపాల్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ఎక్సైజు నాన్ - గజిటెడ్ ఉద్యోగుల ప్రథమ సమావేశము నారంభిస్తూ పై విషయం చెప్పారు.

దేశమంతటాయున్న నాన్ - గజిటెడ్ ఉద్యోగులు అందరు తమ సమస్యలను చర్చించుకొని అందరికి లాభకరమైన ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనకై నివేదించాలని శ్రీ గోపాల్ రెడ్డి సూచించారు.

నాన్-గజిటెడ్ ఉద్యోగులప్రమోషన్లకు తక్కువ అవకాశ ముందని ప్రభుత్వమునకు తెలుసు అయినా సక్రమ పథకాన్ని నిర్మించలేకుండా యుంది. ఉద్యోగులే ఒక పథకాన్ని సిద్ధంచేసి చాందా కమిషన్ ముందుంచుట ఉచితమని శ్రీ గోపాల్ రెడ్డి ఉద్యోగులను కోరారు.

ఈమధ్య జరిగిన సమ్మెలో ఎక్సైజు శాఖ వారు పాల్గొనకపోవుట వారి వేతనాలు సంతృప్తికరంగా యున్నవని ఋజువు చేస్తుంది. అయినా వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని రెడ్డి గారన్నారు.

తృతీయ ప్రణాళికా కాలంలో ఎక్సైజుశాఖపై అమితభారముంటుంది. భారమునకు తగ్గట్లు ప్రమోషన్ అవకాశాలు కూడ అధికము కాగలవు అని శ్రీ గోపాల్ రెడ్డి చెప్పారు.

తర్వాత ఆంధ్రప్రదేశ్ ఎగువసభ ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజు మాట్లాడుచూ ఎక్సైజుశాఖ అధికారుల ప్రమోషన్ అవకాశాలను అధికం చేయుటకు వారిని ప్రభుత్వ కార్పొరేషన్‌లలోకి మార్చిన బాగుంటుందని సలహానిచ్చారు.

నామవరములో గ్రామ వెలుగు ప్రదర్శనలు

రేపాల, జనవరి 16

సూర్యాపేట తాలూకా నామవరం గ్రామములో స్థానిక పంచాయతీ బోర్డు యాజమాన్యాన ఇటీవల జరిగిన మహాసభ సందర్భంలో రేపాల గ్రామవెలుగు నాట్యమండలి సభ్యులు తొలకరి "ఆడవాళ్ల తెలివి" నాటక ప్రదర్శనములిచ్చారు.

స్థానిక పంచాయతీ బోర్డు జరిపిన కార్యక్రమాలను సమీక్షిస్తూ ప్రజలంతా బోర్డు కార్యక్రమాలకు తోడ్పడాలని బోర్డు అధ్యక్షులు శ్రీ కె. నారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

జ్వరులు, వాటి ప్రయోజనాన్ని గూర్చి స్థానిక విలేజి లెవల్ వర్కరు శ్రీ కొండయ్య తెలిపారు.

పంచాయతీ బోర్డులు, వ్యవసాయం, విద్య, రోడ్లు మొదలైన కార్యక్రమాలతోకాక గ్రామంలో విరోధ వికాస కార్యక్రమాలకు కూడా కొంతడబ్బు ఖర్చుపెట్టగలిగితే లలిత కళలు అభివృద్ధి కాగలవని ఆంధ్రప్రదేశ్ సంగీత నాటకఅకాడమీ సభ్యుడు శ్రీ కె.ఎల్. నరసింహారావు సూచించారు.

మహాసభకుచుట్టుప్రక్కలగ్రామాల నుండి వేలాది ప్రజలు వచ్చారు.

కదలికలోనున్న సబర్బన్ రైలు నుండి దూకిన ప్రయాణికునకు తీవ్రగాయాలు

హైద్రాబాద్, జన 16

11 వ మేడ్చల్ స్టేషన్‌లో కదలుచున్న సబర్బన్ రైలు నుండి క్రిందికి దూకి యత్నించిన సమదన్న అను 35 యేండ్ల వయస్సుగల ప్రయాణికుడు తీవ్రంగా గాయపడ్డాడు వెంటనే అతనిని వైద్యచికిత్సకై వైద్యశాలకు పంపివారు. సమదన్న టికెట్ లేకుండా ప్రయాణము చేయుచూ, టికెట్ కలెక్టర్‌కు పట్టుబడకుండా తప్పించుకో యత్నించి ప్రమాదమునకు గురి అయినాడని భావించబడుచున్నది.

గ్రంథావిష్కరణ

డాక్టర్. అయ్యదేవర కాళేశ్వరరావుగారిచే

హైద్రాబాదు, జన 16

శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో సంక్రాంతిరోజు ఉదయం, శ్రీ కోట భట్టర్ వేంకటరంగాచార్యులవారిచే రచించబడ్డ శ్రీ వేంకటాద్రీశ్వర శతకాన్ని ఆంధ్రప్రదేశ్ విధానసభ అధ్యక్షులు పద్మభూషణ డాక్టర్ శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు ఆవిష్కరిస్తూ గ్రంథంలోని భక్తి భావాన్ని, శైలిని ప్రశంసించారు. కార్యక్రమానికి విధాన పరిషత్తు అధ్యక్షులు పద్మభూషణ ఆంధ్ర పితామహ శ్రీమాడపాటి హనుమంతరావు అధ్యక్షత వహించారు.

సదస్సుకు ముందు గ్రంథ ఆవిష్కరణ సంఘ కార్యదర్శి శ్రీ బుద్ధిరాజు వేంకటేశ్వరరావు ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పారు

శతక ఆవిష్కరణానంతరం గ్రంథకర్త శ్రీరంగాచార్యులు దీవెన పడుకొండల వానికి అంకితంచేశారు. గ్రంథకర్త కావ్యగానం కూడ చేశారు. తర్వాత శ్రీ దివాకర్ల వేంకటావధాని గ్రంథాన్ని సమీక్షించి గ్రంథకర్తను ఆశీర్వదించారు. శ్రీ దాలిపర్తి నారాయణరావు శ్రీ మేడేపల్లి లక్ష్మీకాంత కవి శ్రీ ఆచార్యుల వారి కృషిని అభినందిస్తూ ఉపన్యసించారు.

రమణక్కపేట పంచాయతి రద్దు

హైద్రాబాద్, జన 16

తూర్పు గోదావరి జిల్లా, పిఠాపురం తాలూకా రమణక్కపేట పంచాయతిని జనవరి 16 నుంచి రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్థానిక పరిపాలన డైరెక్టర్ ఉత్తర్వుచేశారు. ఈ పంచాయతిని 1951 ఎప్రిల్ 1 న పునః నిర్మించాలని కూడ ఉత్తర్వులో యుంది.

"ఉదయనగర్"గా "మలక్‌పేట" పేరు మార్పు

స్వల్పాదాయ పౌరుల విజ్ఞప్తి

హైద్రాబాద్, జన 16

హైద్రాబాదులోని స్వల్పాదాయ పౌరుల గృహనిర్మాణ సంఘానికి శ్రీ పి. శ్రీనివాసరావు అధ్యక్షులుగా నిన్న జరిగిన సంస్థ సమావేశంలో ఎన్నికైనారు. యీ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. రాఘవన్, కార్యదర్శి పి. ఎస్. మూర్తి, సహాయ కార్యదర్శి, కోశాధికారులు శ్రీ వి.వి.జె శాస్త్రి, శ్రీ కె.లక్ష్మణ్ రావులు.

ఇంకాసమావేశంలో మలక్‌పేటను ఉదయనగర్‌గా పేరు మార్చాలని, యీ ప్రాంతం నుంచి ఆర్. టి. సి. బస్సులు సెక్రటేరియట్ మునిసిపల్ కార్పొరేషన్ భాగాలవరకు నడిపి యిక్కడ కాలనీలో ఉంటున్న వారె దుర్కొంటున్న సమస్యలను యిబ్బందులను పరిష్కరించాలని సభ్యులు అభ్యర్థిస్తూ తీర్మానం చేశారు.

దురాక్రమణలనెదుర్కొనుటకు ప్రజలలో క్రమశిక్షణ అవసరం

రక్షణమంత్రి శ్రీ మీనన్ స్పష్టీకరణ

ఇండోర్, జన 16

ఏ జాతి ప్రజలైనా క్రమశిక్షితులు కానట్లయితే ఆ జాతి తన సరిహద్దులందలి విదేశీ దురాక్రమణలను సమర్థతతో ఎదిరించజాలదని, ప్రజలు ఐకమత్యమును కలిగి యుండవున్నచో మంచి ఆయుధములను కలిగి యుండు సైన్యమైనా విదేశీ దురాక్రమణల నరికట్టజాలదని ఇచట ఎ.సి.సి; ఎన్. సి.సి. కాడెట్ల సమావేశంలో మాట్లాడుచూ రక్షణమంత్రి శ్రీ కృష్ణమీనన్ అన్నారు.

ఎ.సి.సి; ఎన్.సి.సి. కాడెట్లు సైనిక విభాగమునకు చెందనున్నా గణనీయులేనని, దేశరక్షణ సైనికుల చేతులలోనేకాక ప్రజలందరిపై ఆధారపడియుందని, ఎన్.సి.సి. విస్తృతం చేయబడాల్సిన అవసరం చాలా యుందని, అత్యవసర వేళలందు వారు దేశమునకు మిక్కిలి ఉపయోగపడతారని శ్రీ మీనన్ చెప్పారు.

విద్యార్థులు ప్రభుత్వం కలిగించిన ఎ.సి.సి; ఎన్ సి.సి. శిక్షణ సౌకర్యములను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని అంత్యమున శ్రీ మీనన్ విద్యార్థులకొక విజ్ఞప్తిచేశారు.

వినోబాజీ సూచన

వర్సాలింజ్, జన 16

భారత దేశపు ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి దేశంలో మూలుగుతున్న డబ్బు సంపదకు అన్యోన్య భావ స్వామ్యం తెచ్చిపెట్టడమే ప్రమాదరహిత మైన మార్గమని చెప్పిన యిక్కడ సభలో ఆచార్య వినోబాభావే సూచించారు.

హైద్రాబాద్ మింట్‌లో కొత్తనాణెముల ఉత్పత్తి

హైద్రాబాదు, జన 16

హాయిద్రాబాదులోని కేంద్ర ప్రభుత్వ టంకశాలలో 2 నయాపైసలు, పదినయాపైసల నాణెముల ఉత్పత్తి త్వరలో ప్రారంభము కాగలదు.

గత మాసంలో ఈ మింట్ లో ఐదు నయాపైసలనాణెములుతయారు చేయడం ప్రారంభించబడినది. 1956 నుండి యిక్కడ ఒక నయాపైసా నాణెములు మానకుండా తయారుచేయబడుచుండెను.

ఈ మింట్‌లో రోజుకు నాల్గులక్షల నయాపైసలు, ఐదులక్షల ఐదుపైసల నాణెములు తయారవుతవి. మనదేశంలో మొత్తం నాల్గుటంకశాలలు కలవు. మిగతా మూడు బొంబాయిమద్రాస్ కలకత్తాలందున్నాయి. నాసిక్ లో నోట్లు తయారవుతవి. హైద్రాబాదు మింట్‌లో400మందినిపుణులు మరియు నిపుణులుకాని పనివారు ఉన్నారు.

భారత-పాకిస్తాన్ ఒడంబడిక ఫలితం!

1500 భారత కుటుంబాలకు పంజాబ్‌లో పునరావాసం

చండీగఢ్, జన 16

భారత-పాకిస్తాన్ జనవరి 1960 ఒడంబడిక క్రింద పశ్చిమ పాకిస్తాన్, పంజాబ్ మధ్య పశ్చిమ సరిహద్దు ప్రాంతముల మార్పుల ఫలితంగా ఖాందిళీకులగు 1500 భారత కుటుంబాలకు సమీప ప్రాంతములందు భారత సరిహద్దులో పునరావాసం కల్పించబడుతుంది.

ఒక్కొక్క కుటుంబమునకు వారి భూమికిబదులు భూమిని, రు. 1 00 పునరావాస గ్రాంటును భారత ప్రభుత్వము ఇవ్వనంకల్పించింది.

మార్పుకున్న ప్రాంతములను గూర్చి పాకిస్తాన్, పంజాబ్ ప్రభుత్వాలు ప్రకటించుటతో ఈ మార్పు నేడే ప్రారంభమైంది.

భారత ప్రభుత్వం పాకిస్తాన్ నుండి 51,975 ఎకరముల భూమిని పొందిన పంజాబ్ నందలి అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్ జిల్లాలందలి దాదాపు 25,000 ఎకరముల భూమిని పశ్చిమ పాకిస్తాన్‌కు ఇవ్వగలదు. ఈ శాంతియుత పరిష్కారమును గూర్చి లాహోర్, అమృత్‌సర్‌లందు ఉత్సవాలు జనవరి 18,19 న జరుగును. లాహోర్ ఉత్సవానికి పంజాబ్ గవర్నర్ వెళ్ళనున్నారు. అదేరీతి పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అమృత్‌సర్ ఉత్సవాలలో పాల్గొనగలరు.

లాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలు

కొత్తఢిల్లీ, జనవరి 16

నార్త్రన్ ఇండియాలాన్ టెన్నిస్ ఛాంపియన్ షిప్‌పోటీలందు నేషనల్ లాన్ టెన్నిస్‌ఛాంపియన్ రామనాథన్ కృష్ణన్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలిచాడు. వరుసగా గత మూడేండ్ల నుండి ఈతను మెన్స్‌సింగిల్స్ పోటీలో గెలుస్తూ వస్తున్నాడు. అయితే ఈతను లాన్ టెన్నిస్ సింగిల్స్‌లో గెలుపొందడం ఇది అయిదవసారి.

విశాఖ నౌకానిర్మాణ కర్మాగారం

హైద్రాబాద్, జనవరి 16

1961 కై విశాఖ నౌకానిర్మాణ కర్మాగారానికి నాల్గు నౌకలకై ఆర్డర్లు కావాలి. ఇందులో రెండు నౌకలకు ఆర్డర్లు లభించినవి. మరో రెంటికి త్వరలో లభించగలవని ఆశింప బడుతున్నది.

డ్యూరాండ్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

న్యూఢిల్లీ, జనవరి 16

తూర్పు బెంగాల్ (కలకత్తా) జట్టు ఒక గోలుతో హైద్రాబాద్ సిటీ జట్టు బాయ్స్ జట్టును 1-0 గోల్సులో ఓడించి డ్యూరాండ్‌ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో సెమి ఫైనల్స్‌కువచ్చింది.

ప్రజలంతా పొదుపు సలపరచుకోవాలి

శ్రీ కె. వి. రంగారెడ్డి ఉద్బోధ

హైద్రాబాదు, జనవరి 16

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో యేర్పాటు చేయబడిన జాతీయ పొదుపు ఉద్యమ స్టాలును జనవరి 14 న ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి దర్శించారు.

ఈ సందర్భమున తమ తమ ప్రధానోపాధ్యాయులతో అచటికి వచ్చినట్టి 4 మాధ్యమిక పాఠశాలలకు చెందిన 40గురు విద్యార్థులకు ఉపముఖ్యమంత్రి పొదుపు పెట్టెలను ఉచితంగాపంచారు.

విద్యార్థులు సంపాదించువారు కాకపోయినా పొదుపు సలపరచుకోవాలను ఉద్దేశంతో పెట్టెలు ఇవ్వబడినాయని, వారు రోజుకు ఒక నయాపైస పొదుపు చేసినా జార్జికమునకు రు. 3.65 అవుతుంది. ఇట్టి పొదుపు అలవాటును 40 కోట్ల ప్రజలు అలవర్చుకొన్న ప్రాజెక్టులకు కావలసిన డబ్బు మనకు సులభంగా లభిస్తుందని కనుక ప్రజలంతా పొదుపు సలపరచుకోవాలని శ్రీరంగారెడ్డి తమ సంక్షిప్త ఉపన్యాసములో తెలిపారు.

.....

నిజామాబాదు వార్తలు

నిజామాబాదు పురపాలక సంఘ బడ్జెటు

నిజామాబాద్, జనవరి 16

నిజామాబాదు పట్టణ మునిసిపల్ కౌన్సిల్ సమావేశము యీనెల 10వ తేదీన పురపాలక సంఘ అధ్యక్షులైన శ్రీ ఎ. కిషన్‌దాస్ అధ్యక్షతన జరిగినది. మునిసిపాల్టీ కమీనరు శ్రీ హామీద్ హుస్సేన్ 1961-1962 సంవత్సర బడ్జెటును సభలో చదివారు. కొన్ని మార్పులతో బడ్జెటును సభ్యులు అంగీకరించారు. అంచనాల ప్రకారము రాబడు ఆదాయము 5,83,620రూపాయలు మరియు ఖర్చు 5,40,649 రూపాయలు అని తెలుస్తున్నది.

జనాభాలెక్కల సేకరణలో శిక్షణ

నిజామాబాదు, జనవరి 16

స్థానిక టౌన్‌హాలులో యీ నెల జనాభాలెక్కల సేకరణలో 19వ తేదీన తర్ఫీదు పొందుతున్నవారి సమావేశము జరిగినది. భారతప్రభుత్వ సెన్సస్ రిజిస్ట్రార్ జనరల్ శ్రీఅశోక్ మిత్రా మరియు ఆంధ్రప్రదేశ్ సెన్సస్ అధికారి శ్రీచంద్రశేఖర్ ప్రభృతులు అనతికాలములో జరుగనున్న జనాభాలెక్కల సేకరణకు సంబంధించిన విషయముపై ఉపన్యసించారు. జిల్లాకలెక్టరు తదితర అధికారులు సభలో పాల్గొన్నారు.

సాయిబాబా లాడ్జిపై పోలీసుల దాడి

నిజామాబాదు, జనవరి 16

నిజామాబాదులో కలిల్ వాడి వీధిలోనున్న సాయిబాబా లాడ్జిపై యిటీవల పోలీసులు దాడి జరిపి ఆరుగురి జూదరులను అరెస్టు చేశారు. లాడ్జిలో 160 రూపాయలు టేబుల్ కుర్చీలు జప్తు చేశారు. తర్వాత జూదరులను జామీనుపై విడుదలచేసినారు ఈ దాడిని జిల్లాపోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. కె. రెడ్డి సబ్ ఇన్‌స్పెక్టరు సలహాపై శ్రీ సీతారాం సింగ్ దాడి చేశారు. (మా. వి.)

సిమెంటు కాలనీ హరిజన సంఘ కార్యవర్గం

మంచిర్యాల, జనవరి 16

మంచిర్యాల సిమెంటు కాలనీ హరిజన సంఘ కార్యనిర్వాహక వర్గమునకు ఇటీవల ఎన్నికలు జరిగి యీ క్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు: అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. అంగవేలు, శ్రీ కైస్టమన్, కార్యదర్శి, కోశాధికారులు శ్రీ రాజరత్నం, వి. రాజయ్యలు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. ఇంకా 21 గురు సభ్యులుగా నియమితులయ్యారు.

లేఖావళి

జీడికంటి శ్రీరామచంద్ర దేవాలయ పరిస్థితులు

ఆర్యా!

శ్రీ దేవాలయ ధర్మకర్తలు మరియు పూజారులు శ్రీరామచంద్రస్వామిని ఆరాధించుచు ఇప్పటికి రాదారాపు వెయ్యి సంవత్సరములు కాపవెనను. ఈమధ్య అనగా 8 సం॥ల క్రిందట ఈ దేవాలయమును తహసీల్దారుగారి ఆధ్వర్యమున ఒక కమిటిని నియమించినారు. అప్పటినుండి 1960 వరకు పూజారులుపనిచేయుచున్నారు. కాని, మాకు ఇచ్చే సులుసు ఇవ్వుమని కోరగా శ్రీ కె. వి. రంగారెడ్డి గారు దేవాలయ శాఖా మాత్యుడుగానున్నపుడు మూడవవంతు సులుసు ఇవ్వవలసినదని కమిటికి అజ్ఞాపించినారు. కమిటీ సభ్యులు అప్పటినుంచి 1960 వరకు లెక్కలు చేయక సులుసు మాకివ్వక చాలా ఇబ్బంది పెట్టారు. అందుకు మేము శ్రీ దేవాదాయ శాఖా మాత్యులగు శ్రీ కల్లూరు చంద్రమౌళిగార్కి చెప్పగా వారు మా సన్నదులను పరిశీలించి కమిటివారిచే సమావేశంలో తీర్మానము చేసుకొని తనకు పంపిన తప్పక మంజూరు చేయగలనని దేవాలయాలమంత్రి వాగ్దానంచేశారు. విదప తహశీల్దారుగారు కమిటితో సంప్రదించి మూడవవంతుఇవ్వవచ్చును అనిఅన్నారు. ఆయనఅరిపోర్టునుకూడా డైరెక్టరుగారికి, కలెక్టర్ గారికి పంపియున్నారు. ఇంతవరకు ఏసంగతి తెలియక, ఏజవాబు రానందున చాల ఇబ్బంది పడుచున్నాము.

అంతేకాకుండా కమిటి 1960 లో ధర్మకర్తలకు సులుసు యివ్వమని అంటూనే ఉన్నారు. కాని ఆ దేవాలయములోని సిబ్బందిలో కొందరికి మూడవవంతు సులుసు ఈ రోజు వరకు ముట్టజెబుతూనే వున్నారు. పూజారులకు సన్నదులు ఉన్నా, సులుసు ఇవ్వటం లేదు. అనుగ్రహపాత్రులయిన అదృష్టవంతులకు సన్నదులు లేకున్నను ఇస్తూ ఉన్నారు. మా దేవాలయం వెయ్యిసంవత్సరాలనాడు నిర్మించబడినది. మా స్థితిగతులిలా ఉన్నవి. కావున ప్రభుత్వము ఈ పక్షపాతమును పరిశీలించి వెంటనే తగు సౌకర్యములనుకలిగింతురనినమ్ముతూ మనవి చేసుకొంటున్నాము.

జీడికల్లు జె. రామానుజాచారి 16-1-61

సిద్దిపేటలో కళాప్రదర్శనము

సిద్దిపేట, జన 16

సిద్దిపేటలో ఆటల పోటీల వార్షిక సమావేశపు సందర్భమును పురస్కరించుకొని జనవరి 12 న విద్యా విషయక కళా ప్రదర్శనము యేర్పాటు చేయబడినది. శ్రీ ఆర్. కె. వెంటయ్య ఆ. డి. ఓ. ప్రారంభోత్సవము చేశారు. సుమారు మూడు వందలకు పైగా విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల చిత్రములు, శిల్పములు, కరిపామానులు, అల్లిక పనులు, నగిషీ వస్తువులు, ప్రణాళిక అభివృద్ధిసూచక ఛార్టులు మొదలగునవి ప్రదర్శింపబడినవి.

సుప్రసిద్ధ జానపద కళాకారుడు మరియు సిద్దిపేట ప్రభుత్వోన్నత పాఠశాల చిత్రకళాధ్యాపకుడు శ్రీ కె. రాజయ్యగారి "అంపశయ్య", "దుర్గా", "గృహిణి", "ఇరువురు విధవలు", "తందానతాన" మొదలగు పెక్కు చిత్రములు ప్రదర్శింపబడినవి. శ్రీయుతులు కె. యాదగిరి, వై. బాలయ్య, రమణాచారి, జి. నారాయణ చిత్రములు కూడ ప్రదర్శింపబడినవి.

ఈ ప్రదర్శనములో ముఖ్యముగా కొండపాక, తిగుళ్ల, రామాయంపేట, గజ్వేల్, జూనియర్ బేసిక్ పాఠశాలలు, సిద్దిపేట, సంగారెడ్డి పాఠశాలలు పాల్గొన్నాయి.

ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామాత్యులు శ్రీ ఎస్.బి.పి. పట్టాభిరామారావు కళా ప్రదర్శనమును దర్శించారు. వారి వెంబడి శ్రీ పి. వి. రాజేశ్వరరావు ఎం.ఎల్.ఎ. జిల్లాపరిషత్తు అధ్యక్షుడు, శ్రీ ఆర్.నరసింహారెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీ టి.ఎన్. కపూర్, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. గోపాలకిషన్‌రావు, సిద్దిపేట కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎన్. కృష్ణమూర్తి ప్రభృతులు ఉన్నారు.

గాన, నాటక సదస్సులో కొండపాక ఉన్నత పాఠశాలకు ప్రథమ బహుమతి, సిద్దిపేట ఉన్నతపాఠశాలకు ద్వితీయ బహుమతి లభించినవి.

సిద్దిపేట జిల్లా క్రీడా పోటీలందు సంగారెడ్డి ఉన్నత పాఠశాలకు ఛాంపియన్ షిప్ షీల్డు లభించింది. సిద్దిపేట ఉన్నత పాఠశాల విద్యార్థి జట్టులు హాకీ, కబడ్డీ, బాస్కెట్‌బాల్ పోటీలలో నెగ్గాయి. ఈ పోటీలు జనవరి 8 నుండి 12 వరకు నిర్వహింపబడినవి. తుదిరోజున విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు బహుమతిప్రదానంచేస్తూ క్రీడాప్రాముఖ్యమును గూర్చి వివరించుటేగాక విజేతలను అభినందించారు. సిద్దిపేట ప్రధానోపాధ్యాయుల వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

కాంబోడియా ప్రభుత్వం రాజీనామా

సోంమెవెన్, జన 16

ఫోన్ ప్రెంగ్ నాయకత్వంలో గల కాంబోడియా మంత్రివర్గం నిన్న రాజీనామా ఇవ్వనిర్ణయించుకున్నది.

నేటి రాత్రి

ఎన్. ఎ. టి. వారి

సీతారామ కళ్యాణం

(తెలుగు)

నిర్మాత: ఎన్. త్రివిక్రమరావు.

కమల్ హైదరాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 2-0, 5-45, 9-30.

మరియు

రాజరాజేశ్వరి- వరంగల్

శ్రీసుందర్ - ఖమ్మం

హనుమాన్ - రాయ్‌చూర్

ఈస్టుఇండియా విడుదల.

(Trupix)

9 వ వారము

ఎస్. పి. పిక్చర్స్:

జాలీనోట్

తా: దేవానంద్, మధుబాల, హెలెన్, మదన్‌పురి, బిపిన్‌గుప్త, ఓంప్రకాష్

దిల్‌షాద్ - హైదరాబాద్

ఆటలు: 8-15, 6-15, 9-30.

మినర్వా- సికింద్రాబాద్

ఆటలు: 6-15, 9-30.

—రూపం పిక్చర్స్ విడుదల.

(Trupix)

8 వ సంయుక్త వారము

ప్రగతి ఆర్ట్ ప్రొడక్షన్స్: మాబాబు (తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి.

రీగల్- ఖైరతాబాద్. రామా- వరంగల్.

ఆటలు: 6-00 మరియు 9-30 గం

నగర వార్తలు

సంగీత, నృత్య పాఠశాల

సంగీత, నృత్య పాఠశాల నవ్యాంధ్ర కళాకేంద్రం (సికింద్రాబాదు) ఆధ్వర్యమున ఆదివారం జనవరి 15వ తేదీ సాయంత్రం ప్రారంభించబడెను. వాటికధిపతులు శ్రీ ఎ. విదీక్షితులుగారు అధ్యక్షత వహించి ప్రారంభోత్సవము గావించిరి. సంస్థ ప్రధానకార్యదర్శి, శ్రీ ఎం. వి. ఎన్. చలపతిరావు అతిథులను ఆహ్వానించిరి. ఉపాధ్యాయులు శ్రీమతి పి. లలిత, శ్రీ ఎం. వి. రామమూర్తి మంచి విద్వత్తును ప్రదర్శించి ప్రేక్షకుల మన్ననలను పొందిరి. చి॥ నాగేశ్వరరావు, సుధాకర్‌లు మృదంగం, ఘటవాద్యముచే ప్రేక్షకులను మెప్పించిరి.

ప్రధాన కార్యదర్శి తరగతుల ఆవశ్యకతను వివరించి నాటి సమావేశమునకు హాజరయిన ప్రేక్షకులకు వందనసమర్పణ గావించిరి.

క్రీడా పోటీలు

ఆల్ సెయింట్సు ఇన్‌స్టిట్యూషన్ వార్షిక క్రీడాపోటీలు యీనెల 20న సాయంత్రము రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావుఅధ్యక్షతన జరుగుతాయి.

ఈ కార్యక్రమంలో, పాఠవిద్యార్థులకు 400 మీటర్ల పరుగులు, ప్రస్తుత విద్యార్థులకు మైలుపరుగులు పోటీలు నిర్వహించబడుతవి.

హయిదరాబాదు సెంట్రల్ వాలీబాల్ జట్టు

జనవరి 17 నుండి 29వరకు లక్నోలో జరుగనున్న అఖిలభారత ఆర్. కె. సింగ్ వాలిబాల్ పోటీలందు హైదరాబాద్ సెంట్రల్ వాలిబాల్ జట్టు పాల్గొనగలదు.

సంతాప సభ

ప్రభుత్వ వాణిజ్య కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు నేడు సమావేశమై అరవింద్ బాపట్ అనువిద్యార్థి మృతికి సంతాపం వెలిబుచ్చారు. పై విద్యార్థి మృతికి సానుభూతిని తెలియజేయుటకయి కళాశాల మూయబడినది.

విజయవాడ వార్తలు

కెమెరా క్లబ్ వార్షికోత్సవం

విజయవాడ, జన 16

విజయవాడ పట్టణ కెమెరా క్లబ్ వార్షికోత్సవం యిటీవల శాసన మండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. సుబ్బరాజు అధ్యక్షతన జరిగినవి. క్లబ్ నిర్వహించిన అఖిలభారత ఫోటో చిత్రకళాపోటీలు, బాలల చిత్రాల పోటీలలో పాల్గొన్నవారికి ఆయన బహుమతుల పంచారు. శ్రీపొట్టూరి రాధాకృష్ణమూర్తి బహుమతులు పంచారు. శ్రీ పి. మోహనమూర్తి కార్యదర్శి నివేదిక చదివారు.

తరువాత కార్యనిర్వాహక వర్గ ఎన్నికలు జరిగినవి. పి. మాధవరావు అధ్యక్షులుగానూ, శ్రీ కిష్టు భరతశాస్త్రి ఉపాధ్యక్షులుగాను, శ్రీ పి మోహనమూర్తి కార్యదర్శిగానూ, శ్రీ ఎ. రామచంద్రరావు సహాయ కార్యదర్శిగాను ఎన్నికైనారు.

వాణిజ్య విద్యా సంస్థల సభ

విజయవాడ పట్టణ వాణిజ్య విద్యా సంస్థల సంఘ వార్షికోత్సవం శ్రీ ములుగు రామారావుగారి అధ్యక్షతన యీమధ్య జరిగింది. నూతన సంవత్సరానికి అధ్యక్షులుగా శ్రీ జి. వి. రాఘవాచారి, ఉపాధ్యక్షులుగా శ్రీ పోడూరి బ్రహ్మానందరావు, కార్యదర్శిగా శ్రీ కోట పాండురంగరావు, కోశాధికారిగా శ్రీ చెరువు తిరుపతి శాస్త్రి, సభ్యులుగా శ్రీ కడిరియాల సూర్యనారాయణ మూర్తి, ఎన్. గోపాలరావు, ఎ. లక్ష్మీనారాయణగార్లు ఎన్నికైనారు.

పోలీసు సిబ్బందిచే ప్రదర్శనం

కృష్ణాజిల్లా పోలీసుల కుటుంబాల సంక్షేమానికిగాను కృష్ణాజిల్లా పోలీస్ టాటూ కమిటీవారు గత వారంలో ఆంధ్ర జింఖానా క్లబ్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల టాటూ ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ అధ్యక్షత వహించారు. ఈటాటూ నేడు కూడా జరిగింది.

త్యాగబ్రహ్మ ఆరాధనోత్సవములు

విజయవాడ, జన 16

భారతీయ కళాసమితి విజయవాడ వారి ఆధ్వర్యమున త్యాగబ్రహ్మ ఆరాధనోత్సవములు 7వ తేదీ ఉదయం 7గంటలకు శ్రీ కంచర్ల సుబ్బనారాయణగారి బృందంతో నాగస్వర కచేరీతో ఉత్సవ కార్యక్రమము ప్రారంభమయినది. స్వామివారి పూజానంతరము చిలకలపూడి వెంకటేశ్వర శర్మగారి నిర్వహణమున స్థానిక సంగీత విద్వాంసులు పంచరత్న కీర్తనలు గానము చేసిరి.

సాయంత్రం కుమారి చాగంటి త్రిలోచన, మద్దాలి విమల కుమారి, కుమారి కె. సావిత్రిగార్ల యొక్క గాత్ర కచేరీలు జరిగినవి.

తర్వాత శ్రీ టి. ఎస్. పార్థసారథి అధ్యక్షతన సభజరిగినది. ఆయన తమ ఉపన్యాసములో భాగవతీయ గాన సరస్వతికి దక్షిణ భారతము సమర్పించిన కానుకలలో శ్రీ త్యాగరాజు విరచిత కృతులే సర్వోత్తమ మనియు, కర్ణాటక సంగీతమునందలి సర్వలక్షణములు త్యాగరాజస్వామి రచనయందే కలదనిఅన్నారు. నేటికాలపు సంగీత మతయు శ్రీ త్యాగరాజస్వామి సృష్టి ప. 46 మేళకర్తలలోను, 270 జన్యరాగములలోను కర్ణాటక సంగీతముయొక్క రమ్యతను త్యాగరాజు తన కీర్తనలద్వారా వాటి మనోహరత్వమును రమ్యముగ సృష్టించిరని చెప్పారు. త్యాగరాజు నిధి చాల సుఖమా! అనుకీర్తన ద్వారా విరక్తి, వైరాగ్య భావములు చూపిరి అని నుడివిరి.

తర్వాత సుబ్రహ్మణ్య భాగవతులు చేసిన ప్రసంగంలో త్యాగరాజకీర్తనలలోని విశిష్ట భావములను ఉగ్గడిస్తూ వారియొక్క దైవోపాసన, ధ్యాననిష్ట, మొదలగు ఉత్కృష్ట భావములను ఉగ్గడించారు.

తదుపరి సాయంత్రం 7 గంటలకు గాయకరత్న శ్రీ చిలకలపూడి వెంకటేశ్వరశర్మచే త్యాగరాజ కీర్తనలు అన మనోహరముగా గానము చేయబడినవి.

శ్రీ నీలకంఠంగారికి సన్మానం ఏర్పాటు

విజయవాడ, జన 16

సమతా సాహితీ మండలి (విజయవాడ) సర్వసభ్య సమావేశం ఇటీవల కవిరాజ శ్రీ సత్యాల నరసిబాబు పాత్రుడు అధ్యక్షతన సత్యాసదన్‌లో జరిగెను.

ప్రధాన కార్యదర్శి శ్రీ దొడ్ల రామారావు సమావేశావశ్యకమును గురించి మాట్లాడారు.

సాహితీ బంధువులు, సుప్రసిద్ధ రచయితలు, సాహిత్యానువాదకులు, లలితకళారాధకులు శ్రీ నీలకంఠంగారిని సన్మానింప సంకల్పించి యీ క్రింది సన్మానసంఘాన్ని నెలకొల్పారు

ఆహ్వాన సంఘాధ్యక్షులుగా కవిరాజ శ్రీసత్యాలనరసిబాబుపాత్రుడు గారిని. ప్రధానకార్యదర్శిగా శ్రీదొడ్ల రామారావు, కోశాధికారిగా శ్రీ తాడిశెట్టి కోటయ్యగారలు నియమితులయ్యారు. సంఘ సభ్యులుగా శ్రీయుతులు మాధవపురి వేంకటరత్నకవి, చిప్పాడనారాయణరావు, తంగెళ్ళ సత్యనారాయణ, పోతిన మల్లయ్య పాత్రుడు, మాదాబత్తుల వెంకటేశ్వరరావు, బండారు నారాయణరావు (రాజమండ్రి), బందుబోడె లక్ష్మణరావు (వరంగల్, నక్కారామకృష్ణ (విశాఖ)గార్లను సన్మాన సంఘముగా ఎన్నుకోవడమైనది.

రాకపోకలు

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ సతీసమేతముగా నవరించబడ్డ పర్యటనల కార్యక్రమము ప్రకారము యీనెల 17న రైలులో ఢిల్లీ వెళ్ళి తిరిగి 25న విమానములో యిక్కడకు చేరుకుంటారు.

ఈనెల 27న గవర్నరు దంపతులు తిరుపతి వెళ్ళడానికి మద్రాసుకు విమానములో బయలుదేరుతారు. వారు మరల రాజధానికి 30 వ తేదీన తిరిగి వస్తారు.

వచ్చేనెల 11న శ్రీమతి లలితా సచార్‌తో కలసి గవర్నరు పూనాకు రైల్లో వెళ్ళుతారు. వారుభయులు అక్కడనుంచి 14వ తేదీకి బొంబాయి చేరి మర్నాటికి బౌరంగాబాదుకు విమానములో వస్తారు. బౌరంగాబాదునుంచి 17 న బొంబాయి కి తిరిగి వెళ్ళి అక్కడనుంచి విమానములో హైద్రాబాదుకు 18 ఉదయానికి వస్తారు.

గాంధీ మెమోరియల్ టోర్నమెంటు ప్రారంభోత్సవము

నిజామాబాదు, జన 16

యీనాటి ఉదయము స్థానిక పోలీస్ గ్రౌండ్లలో గాంధీ మెమోరియల్ ఆటల పోటీల ప్రారంభోత్సవమును జిల్లాకలెక్టరు శ్రీదిల్ కుష్ రాం జరిపారు. గతసంవత్సరముకన్న యీయేడు అత్యధిక సంఖ్యలో (మొత్తం 146 టీములు) క్రీడాకారులు పాల్గొంటున్నారు.

15వ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగసభలో గెలుపొందినవారికి బహుమతులు పంచబడినవి. (మా. వి.)

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి స్మారకసభ

హైద్రాబాద్, జన 16

నాంపల్లి వేమనాంధ్ర భాషానిలయంలో నిన్న సాయంత్రం 6-30 గంటలకు శ్రీ ఆత్మకూరిగోవిందాచార్యుల అధ్యక్షతన కీ॥ శే॥ శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రి గారి స్మారకసభ జరిగింది. ఈసందర్భమున శ్రీ గిడుగు సీతాపతి ఉపన్యసిస్తూ తమకూ, శాస్త్రిగారికీ 50 యేండ్ల పరిచయమున్నదనీ భాషావాదంలో తమకిద్దరకూ అనేకసమయాల్లో వాదప్రతివాదాలు జరిగినా స్నేహసౌహార్దాలు యెప్పుడూ బెరకలేదనీ చెప్పారు.

కృష్ణమూర్తిశాస్త్రిగారు గ్రాంథికవాది. సంస్కరణల విషయంలో కందుకూరి వీరేశలింగంగారు, కొక్కొండ వెంకటరత్నం పంతులుగారు వేదం వెంకట్రాయశాస్త్రిగారల పోరాటంలో మాత్రం వీరు కల్పించుకొనక పెడగానుండి తమరచనలు తాముచేసికొన్నారు. అప్పటికి శాస్త్రిగారు వయస్సులో చిన్నవారే

భారత భాగవతరామాయణాలు మూడున్నూ ఒక్క శ్రీ పాదకృష్ణమూర్తిశాస్త్రిగారే వ్రాయగలిగారు కాని మరెవరిచేతగాలేదు. పూర్వకవులీగ్రంథాలను యథాపూర్వంగా అనువాదం చేయలేకపోవుటచేత కృష్ణమూర్తి శాస్త్రిగారు ఆపనికి పూనుకున్నామని అనేవారట. పోతనగారి భాగవతవిషయంలోకూడ మీ అభిప్రాయమంతేనా అంటే "కృష్ణునకు జారచోరాంతత్వముల నంటగట్టినాడోయి పోతన్న" అన్నారట. శాస్త్రిగారు తపస్వి. తపస్వికావటంచేతనే మూడు గ్రంథాలున్నూ తను ఒక్కడే పూర్తి చేయగలిగాడు. ఆయన మొత్తం రెండువందల పుస్తకాలను వ్రాశారు. ఐతే ఆయన రచనలన్నీ ప్రజల్లో ప్రచారం పొందలేదు. ఆయన వ్రాసిన బొబ్బిలి యుద్ధనాటకంలోని కొన్ని పద్యాలు మాత్రం బహుళః ప్రజలు పాడుకుంటూ వుంటారేమోనని సీతాపతిగారన్నారు.

కృష్ణమూర్తిశాస్త్రిగారికి "కవిసార్వభౌమ" బిరుదాన్ని చేసే సమయంలో శ్రీ చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి తమ విభేదాలు కట్టిపెట్టి సభకు అధ్యక్షతవహించి బిరుదప్రదానంతోబాటు కాలికి గండపెండేరం తొడిగినపుడు "ఈ గండపెండేరం నాస్వత్వము కానేకాదు. ఇది నేను భూమిపై నిల్చియున్నంతవరకూ నా కాలినే జాగ్రత్తగా వుంటుంది. నాతర్వాత అర్హులయిన వారికిచ్చుటకుమిత్తం విశ్వవిద్యాలయమునకు దత్తం చేస్తాను" అని శాస్త్రిగారు ప్రకటించారని శ్రీ సీతాపతి చెప్పారు.

కృష్ణమూర్తిశాస్త్రిగారుగ్రాంథికం మాత్రమే వ్రాయాలనే పట్టుదలగల వారయినప్పటికీ ప్రజానీకానికి విజ్ఞానబోధకాలయిన పత్రికల్లో మాత్రము వాడుక భాషనే వ్రాయటం సమంజసమని ఆంధ్రప్రభ కొకసారి వ్రాశారనీ, ఆయన బాహ్యంగా చాలపరుషంగా కనపడేవారనీ. ఐనా వారి హృదయం మెత్తన అనీ ఎవరేమన్నా కృష్ణమూర్తి శాస్త్రిగారు గొప్ప వ్యక్తి అనీ, అట్టివాడు పుట్టలేదు మరి పుట్టబోడనీ, ఆయన స్మారక చిహ్నంగా యేదైనా చెయ్యాల్సిన బాధ్యత మనమీద వున్నదనీ సీతాపతిగారన్నారు.

అధ్యక్షులు శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు కృష్ణమూర్తిశాస్త్రిగారి ప్రతిభను వారి బహుళ రచనలే చాటుతున్నవనీ మూడు గ్రంథాలు రచించటం ఆయనకుగల కవిత్వధారావేగాన్ని తెలియజేస్తుందనీ ఆయన ఒకరాత్రికి రాత్రి గ్రంథరచన పూర్తిజేయగల సమర్థుడనీ చెప్పారు. తమకూ కృష్ణమూర్తి శాస్త్రిగారికీ ప్రథమ పరిచయం, తమ తాతగారయిన సాళ్వద్రాచార్యులవారి సమక్షమునకు శాస్త్రిగారు వచ్చినప్పుడు కలిగిందనీ చెప్పారు. శ్రీ శాస్త్రిగారికి వేదంలో కూడ అధికారం వున్నదనీ ఆయన మహానిష్ఠ కలవాడనీ కూడ అన్నారు.

శ్రీ కామరాజుగడ్డ రామచంద్రరావు శ్రీకృష్ణ రామాయణంనుండి శ్రీరామ పట్టాభిషేక ఘట్టమును చదివి వివరించారు. శ్రీ కొమ్మవరపు సుబ్బారావుగారు ధన్యవాదాలు సమర్పించారు. శ్రీ కృష్ణమూర్తి శాస్త్రిగారి ఆత్మశాంతికై ఒక నిముషం సభ నిశ్శబ్దాన్ని పాటించి శ్రద్ధాంజలి సమర్పించింది.

యాదవ సంస్థల లినీకరణ

హైద్రాబాద్, జన 16

హైదరాబాదు రాష్ట్ర యాదవ మహాజన సమాజము, ఆంధ్ర రాష్ట్ర యాదవసేవా సంఘం అను పేర్లతో ఆంధ్ర, తెలంగాణాలయందు నడుచుచున్న ఈ రెండుసంస్థల "లినీకరణ"ను గూర్చి యాదవ మహాజన సమాజ అధ్యక్షురాలగు శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మ (యాదవ ఎం పి.) అధ్యక్షతనఆంధ్రరాష్ట్ర యాదవసేవాసంఘం యీనెల 17న గుంటూరునందు జరుగు సమావేశమందు యాదవ మహాజన సమాజ ప్రతినిధులుగా శ్రీమతి లక్ష్మీబాయమ్మ, శ్రీ పోలంవీరయ్య, గడ్డం మల్లయ్య, గిరి భాషయ్య, వెంగళ్ అంజయ్య, ఎ. శంకరరావు, యం. మధుసూదన్, సి వీరప్ప, జి.గండయ్య యస్, కొమురయ్య, జి. వెంకటేశ్వరరావు, సాయంమైసయ్య వగైరా కార్యవర్గసభ్యులు పాల్గొనుచున్నారు. గుంటూరు సమావేశమందు యాదవుల ఏకైకసంస్థగారూపొందితద్వారా ఆంధ్రప్రదేశ్ నందుగల "లక్షల"సంఖ్యలోనున్న సంఘీయుల అభివృద్ధికి పటిష్టమైన కార్యక్రమం రూపొందించబడునని తెలుస్తున్నది.

నగరములలో లఘుపరిశ్రమలు

స్థాపనకు కోటిరూపాయలు మంజూరుచేయాలని అభ్యర్థన

హైద్రాబాద్, జన 16

నిరుద్యోగసమస్యా పరిష్కారానికై హైద్రాబాద్ నగరంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు భారత ప్రభుత్వం కోటి రూపాయలు మంజూరు చేయాలని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తిమంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రాహింకు సమర్పించిన స్వాగత పత్రంలో రాష్ట్రజిమయతుల్ ఉలేమా అభ్యర్థించినది.

నిర్పూర్ సంస్థల కార్మిక వివాదాలు

హైద్రాబాదు, జన 16

సర్ సిల్కు సంస్థ యజమానులకు సంస్థ హోటల్ పని వారికి మధ్య యేర్పడ్డ వివాద పరిష్కారార్థం హైద్రాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యూనల్ కోర్టుకు నివేదించబడింది.

టైమ్ ఆఫీసు మస్టర్‌రోల్‌లో పేర్లుచేర్చటం, జీతంమీద 12 రోజుల సెలవు మంజూరు చేసే విషయం, అదనముగా పని చేసిన వేళలకు జీతాలు ముట్టచెప్పడం, సవరించబడ్డ జీతాల స్కేళ్ళు. భత్యం వగైరాల చెల్లింపు మొదలైన సమస్యలు యీ పనివారికి యజమానులకు తగాదా రావడానికి కారణాలైనవి.

ఈమాదిరి తగాదాయే నిర్పూరు కాగితాల మిల్లు హోటల్ పనివారికి యజమానులకు మధ్య యేర్పడగా దానిని పారిశ్రామిక ట్రిబ్యూనల్ కోర్టుకు పంపటం జరిగింది.

న్యూయార్కుపత్తి

న్యూయార్కు జన 16

ప్రారంభం	31-98
ముగింపు	31-98

సెంట్రల్ రైల్వే-వైద్యశాఖ
సికింద్రాబాద్-డివిజన్

ప్రకటన

లాలాగూడ సెంట్రల్ రైల్వే ఆస్పత్రికి పాలు, వెన్న సప్లయి కొరకు 1-4-61 నుండి 1 సంవత్సరమునకు, 3 సంవత్సరములకు విడిగా సీల్డు టెండర్లు డివిజనల్ మెడికల్ ఆఫీసర్, సెంట్రల్ రైల్వే లాలాగూడకు అందునట్లు పంపవలెను.

ఉద్దేశించబడిన టెండరుదార్లు మొదటి దశలో రు. 1,200/- (ఒక వెయ్యి రెండువందల రూపాయలు) డివిజనల్ పే మాస్టర్, సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ వారికి చెల్లించవలెను.

టెండర్లు 30-1-1961 మధ్యాహ్నం 12-0 గం. వరకు స్వీకరించబడును. ఇందుకు సంబంధించిన పూర్తి వివరము లాలాగూడ సెంట్రల్ రైల్వే ఆస్పత్రిలో వుంచబడిన నోటీసునుండి తెలిసికొనవచ్చును.

డివిజనల్ మెడికల్ ఆఫీసర్ (1)
లాలాగూడ

12వ సంయుక్త వారము
విఠల్ ప్రొడక్షన్సువారి:

కనకదుర్గ

పూజా మహిమ

తీరందాజ్ కరీంనగర్. సెలెక్టు బొలారం.
మరియు
ప్రభాత్ నిజామాబాద్. కృష్ణాటాకీస్ సూర్యాపేట.
పూర్ణా రిలీజ్.
(Nima)

పొలాలలోను, వ్యవసాయ భూములలోను, కార్ఖానాలలోను

ప్రజలు ఎక్కడ పనిచేస్తున్నా

సమధిక సిరిసంపదలసాధనకే ఈప్రణాళిక. నేటికృషి రేపటి సుఖజీవనంకోసం అందరిశ్రేయస్సుకే ఈ ప్రణాళిక. పటిష్ఠమైన ఆర్థికశక్తి దేశానికి శ్రీరామరక్ష ప్రగతి పథ భాగస్వాములు, నవభారత నిర్మాతలు అయిన ప్రజలకోసమే ఈ ప్రణాళిక.

ప్రణాళిక ద్వారానే సంపద, శ్రేయస్సు

ప్రణాళికకోసం కృషిచేయండి-
ప్రణాళిక కోసం పొదుపు చేయండి.

"మనం నిర్వహించవలసిన కార్యక్రమాలన్నింటిలోకి బృహత్తరమైన ఈ తృతీయ పంచవర్ష ప్రణాళికపై మన మనస్సులను కేంద్రీకృతం చేయాలి. తద్వారా మనం యితరసమస్యలన్నింటినీ సవ్యంగా పరిష్కరించుకొనడానికి వీలు కలుగుతుంది."

-జవహర్‌లాల్ నెహ్రూ.

భారత ప్రణాళిక సప్తాహం

DA-3 /63

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Limited for the [illegible] (A.P)